మీనా గ్లూకోజ్ బిస్కెట్లు
Mfrs SRI MEENA BISCUIT MFG CO
BHIMAVARAM (A P)

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 23-4-89 సంపుటం 76 సంచిక 22 పుటలు 8+అనుబంధం24 పేజీ లు వెల రు 1 25 పైసలు

కోట్లాది పసిబిడ్డలు కోరుకునే త్రివేణి
మగంధ పళ్ళపొడి
పసుపు
కంట్రోల్ ఎయిర్‌టైట్ బ్లాక్ లో

322072

రేవు, డాక్ కార్మికుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 దేశంలో 1 25 లక్షలమంది రేవు డాక్ కార్మికులు 6రోజుల నుంచి చేస్తున్న సమ్మె విరమించబడిందని, ఉపరితల రవాణాశాఖమంత్రి శ్రీ రాజేష్ పైలట్ శనివారం సాయంత్రం ప్రకటించారు ప్రభుత్వంతో వేతనాల విషయమై ఒక ప్యాకేజి ఒప్పందం కుదరటంతో, రేవు, డాక్ కార్మికులు, సమ్మె విరమించ నిర్ణయించారు

ఒప్పందం క్రింద ప్రభుత్వ రంగంలో లభించే వేతనాలతో తమ వేతనాలు తుల్యంగా వుండాలని సమ్మె చేసిన ఫెడరేషన్‌లు వ్యక్తం చేసిన కోర్కెకు, ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది

ఈ వేతన ప్యాకేజి ప్రధానమైన 5 ఫెడరేషన్‌ల నాయకులు ఆమోదిస్తూ సమ్మె విరమిస్తూ ప్రభుత్వంతో ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు అని విలేఖర్లగోష్ఠిలో శ్రీ పైలట్ వివరించారు

అయిదు ఫెడరేషన్‌లతో ఒప్పందం దరిమిలా సమ్మె విరమించబడింది విధులకు తిరిగి చేరే కార్మికుల జట్లలో చివరి జట్టు కార్మికులు సోమవారం తొలిషిఫ్టు నుంచి హాజరవుతారని ఆయన చెప్పారు

కార్మికులు ఏ కోర్కెలు అమలు చేయకపోవడంతో ఏప్రిల్ 17 నుంచి సమ్మెకు దిగారు వాటిలో చాలా కోర్కెలు యీ ఒప్పందంలో అంగీకరించబడ్డాయి అయితే, ప్రభుత్వరంగం సంస్థలతో సమానంగా వేతనాలు వుండాలనే కోర్కె 5ఏళ్ళ ఒప్పందం 1992లో పూర్తి అయినప్పుడు పూర్తిగా ఫలవంతం కాగలదని ఉభయపక్షాలూ అంగీకరించాయి

ప్రతిపక్షాల నిరసన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 కర్నాటకలో రాష్ట్రపతి పాలన విధించినందుకు నిరసనగా జనతాదళ్, భారతీయ జనతా పార్టీలకు చెందిన దాదాపు వేయి మంది కార్యకర్తలు స్థానిక పటేల్ చౌక్ వద్ద శనివారంనాడు స్వచ్ఛందంగా అరెస్టయ్యారు

రక్కర్ నివేదికలోని అన్ని అంశాలను ప్రజలకు తెలియపరచాలని కూడా వారు డిమాండ్ చేశారు

జనతాదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి మేనకా గాంధీ, జనతాదళ్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ థామస్, భారతీయ జనతా పార్టీ ఢిల్లీ విభాగం అధ్యక్షుడు శ్రీ మదన్‌లాల్ ఖురానా తదితరులు ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగించారు

శ్రీమతి ఇందిరాగాంధీ హత్య కేసు అంతులేక్కని మిస్టరీగా తయారైందనీ, ప్రస్తుత ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఈ కేసులోని వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పకుండా గోప్యంగా వుంచు తున్నారనీ, అనుమానితులకు రక్షణ కల్పిస్తున్నారని రాష్ట్రపతి శ్రీ వినతి పత్రంలో పేర్కొన్నారు

సమాచార శాఖ సహాయ మంత్రిగా కె కె తివారి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 ప్రస్తుతం విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ కె కె తివారీని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శనివారం సమాచార మరియు ప్రసారాల శాఖ సహాయ మంత్రిగా నియమించారు శ్రీ కె కె తివారీ పోర్ట్‌ఫోలియోను మార్పు చేసినట్లు రాష్ట్రపతి భవన్ నుండి ఒక ప్రకటన వెలువడింది

ఇంతకు ముందు శ్రీ ఎస్ కృష్ణకుమార్ ఆశాఖ సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్నారు ఇకనుండి శ్రీ కె కె తివారీ, శ్రీ ఎస్ కృష్ణకుమార్ సమాచార మరియు ప్రసారాల శాఖ సహాయ మంత్రిగా వ్యవహరిస్తారు

సమాచార మరియు ప్రసారాల శాఖతోపాటు పార్లమెంటరీ వ్యవహారాలశాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ పాచ్ కె ఎల్ భగత్ ఇకనుండి రాజకీయ కార్యకలాపాలకు ఎక్కువ సమయాన్ని కేటాయించగలరని భావిస్తున్నారు

"శిలువమోయను కాదు": సంక్షేమంపై

బెంగుళూరు, ఏప్రిల్ 22 ఎన్ ఆర్ బొమ్మయ్ నాయకత్వానగల జనతాదళ్ ప్రభుత్వం బర్తరఫ్‌కు దారితీసిన "రాజ్యాంగపరమైన చర్యకు తాను తీసుకున్నప్పుడు ఎవరి చేతులలో కీలుబొమ్మగా తను వ్యవహరించలేదని కర్నాటక గవర్నర్ శ్రీ వెండేకంటి వెంకటసుబ్బయ్య నేడు స్పష్టం చేశారు

రాష్ట్ర సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తను ఎవరి చేతులోనైనా కీలుబొమ్మగా వ్యవహరించానంటే అది రాజ్యాంగం చేతులో మాత్రమేనని ఆయన అన్నారు

"నేను రాజ్యాంగ సేవకుడ్ని రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత" అని చెప్పారు

గవర్నరు చర్యకు వ్యతిరేకంగా దావా వేస్తానని బొమ్మయ్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించగా అది ఆయన ఆలోచన ఆయన న్యాయవాది, రాజకీయవేత్తకూడా నిర్ణయించుకోవలసింది ఆయనే" అని జవాబిచ్చారు "ఆయన ఆలోచనలను నేను ఎందుకు ఖండిస్తాను లేక బలపరుస్తాను" అని చెప్పారు

అంతర్గత కారణాలే పతనానికి కారణం

బొమ్మయ్ మంత్రివర్గం పడిపోవడానికి బయట పరిస్థితులు కన్న జనతాదళ్ లోని అంతర్గత వైరుధ్యాలే కారణమని కర్నాటక శాసన మండలిలో కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ ఎ కె సుబ్బయ్య నేడిక్కడ చెప్పారు

శాసన సభ రద్దుకు సిఫార్సు చేయడం మినహా గవర్నరుకు మరో ప్రత్యామ్నాయం లేకపోయిందని చెప్పారు శాసనసభను రద్దుచేయనట్లయితే రాజ్యాంగ బాధ్యతలు నిర్వర్తించలేదనే విమర్శ వచ్చేదని చెప్పారు

19 మంది శాసన సభ్యులు మద్దతును ఉపసంహరించుకున్నందున ఆరిగిన సహజ పరిణామమే శాసన సభ రద్దుచేయటమని తెలిపారు

అనివార్య పరిణామం

జనతా, జనతాదళ్‌లుగా విడిపోయిన రోజునే కర్నాటక ప్రభుత్వ పతనం ఖాయమైపోయిందని చిక్‌మగ్‌లూరు నియోజకవర్గ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారాదేవి సిద్ధార్థ అన్నారు

అధికార దాహం గల రాజకీయ నాయకులు కర్నాటక ప్రజల తీర్పును నిచ్చిన్నం చేశారని హైదరాబాదులో విడుదలచేసిన ఒక ప్రకటనలో ఆమె విమర్శించారు

దళ్ తన అసమర్థతను తానే నిందించుకోవాలని 1979లో జరిగినది మళ్లీ పునరావృతం అయ్యిందని ఆమె అన్నారు పదేళ్ల తరువాత కూడా ప్రతిపక్ష పార్టీలు గుణపాఠం నేర్చుకోలేదని కనీసం తమ పని తీరు కూడా మెరుగుపరచుకోలేదని ఆమె చెప్పారు

బెంగుళూరుకు ఎన్టీ ఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 22 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ యన్ టి రామారావు శనివారంనాడుబెంగుళూరుకు బయలుదేరి వెళ్లారు

ఆకస్మాత్తుగా బెంగుళూరు ప్రయాణం పెట్టుకున్న శ్రీ రామారావు సాయంత్రానికి తిరిగి వస్తారు

కర్నాటకలో బొమ్మయ్ మంత్రి వర్గంబర్తరఫ్‌ప్రజాస్వామ్యానికి "మాయని మచ్చ" అని శ్రీ రామారావు విన్న రాత్రి అభివర్ణించారు

కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల యుద్ధ భేరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 కర్నాటకలో రాష్ట్రపతి పాలనకు అనుమతిగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించే వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రతిపక్ష పార్టీల అగ్ర నాయకులు శనివారంనాడు సమావేశమయ్యారు

జనతాదళ్, సి పి ఐ, సి పి యం, బి జె పి, టి డి పి, డి యం కె, కాంగ్రెస్(ఎస్), ఎ జి పి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ ఎస్ పి ల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు వాస్ కాంగ్రెస్(ఐ) రాష్ట్ర ప్రభుత్వాలను కూలద్రోసే కాంగ్రెస్(ఐ) కుటిల పథకాన్ని బహిర్గతం చేసేందుకు, దమ్ము చేసేందుకు దేశవ్యాప్తంగా బహిరంగసభలు, ప్రదర్శనలు జరపాలని సమావేశంలో నిర్ణయాన్ని తీసుకున్నారు

కర్నాటకలో బొమ్మయ్ మంత్రి వర్గం బర్తరఫ్‌ను తీవ్రమైన అంశంగా పరిగణించి, కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని జాగృతంచేసి, సమీకరించాలని సమావేశం భావించింది

కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ చర్య ఒక్క జనతాదళ్‌కేగాక మొత్తం ప్రతిపక్షాలకే సవాలు కలిగిస్తుందని ఈ ధోరణి కొనసాగితే రాజకీయ సంస్థల మనుగడకు తీవ్రమైన ముప్పు ఏర్పడగలదని ప్రతిపక్ష నాయకులు హెచ్చరించారు

కేంద్ర ప్రభుత్వ చర్య ఏకపక్ష నిరంకుశ చర్య అని, ఇది రాజ్యాంగ విరుద్ధమైనదని, యిందుకు ప్రజలు తగిన రీతిలో బుద్ధిచెప్పగలరని ప్రతిపక్ష నాయకులు అన్నారు.

లారీ ఢీ వ్యక్తి మృతి

విజయవాడ, ఏప్రిల్ 22 శనివారం మధ్యాహ్నం పిరిస్ కంపెనీ వద్ద లారీ ఢీకొని మోపెడ్‌పై వెళుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు ఇతడు ఎవరైనది వివరాలు ఇంకా తెలియరాలేదు

తమిళ సభలో రభస

మద్రాసు, ఏప్రిల్ 22 శ్రీ ఎస్ ఆర్ బొమ్మయ్ నాయకత్వంలోని కర్నాటక ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన విషయంపై తమిళనాడు శాసన సభలో శనివారంనాడు గందరగోళ పరిస్థితులు చోటుచేసుకున్నాయి

కేంద్రప్రభుత్వ చర్యను ఖండిస్తూ పి పి ఎం, సి పి ఐ, జనతాదళ్, ఏ యు ఎమ్ ఎల్ (లిబ్), తమిళజగ జనతా పార్టీల సభ్యులు శాసన సభ నుండి వాకౌట్ చేశారు

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి మాట్లాడుతూ తమ పార్టీకూడా కేంద్రం చర్యను ఖండిస్తున్నదని అన్నారు అయితే మేము వాకౌట్ చేయటంలేదని, దీనిని కేంద్రం చర్యలకు మద్దతుగా భావించరాదని అన్నారు

ఈ నెల 28న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ బొమ్మయ్‌ల మధ్య కావేరీ నదీ జలాల సమస్యపై చర్చలు జరగవలసి ఉంది

తమిజగ జనతాపార్టీ సభ్యుడు శ్రీ పి విజయరాఘవన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ ఈ చర్చల ఫలితాన్ని తెలుసుకొనగోరుతున్నానని ప్రకటించడంతో సభలో గందరగోళం చెలరేగింది

ఆంధ్రలోనూ అవే పరిస్థితులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22 రాష్ట్రపతి పాలన విధించడానికి మెజారిటీయే కోల్పోనక్కరలేదని శాంతి భద్రతలు క్షీణించినా, ఆర్థిక సంక్షోభం ఏర్పడినా రాష్ట్రపతి పాలన విధించవచ్చని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి పరిస్థితి నెలకొని ఉందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు వ్యాఖ్యానించారు

శనివారం ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ శ్రీ వెంగళరావు పై విధంగా అన్నారు కర్నాటక శాసన సభను రద్దుచేయడం వలన నేషనల్ ఫ్రంట్ ఉద్యమాన్ని చేపడుతుందని శ్రీ ఎన్ టి ఆర్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ మెజారిటీయే లేనప్పుడు ఏ ఉద్యమాన్ని లేవదీస్తారట? అనవసరంగా కేంద్రంమీద ఆడిపోసుకుంటే లాభమేమిటి అని ఆయన అన్నారు

"కేవలం మెజారిటీ లేకపోతేనే కాదు శాంతిభద్రతలు క్షీణించినప్పుడు ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు కూడా రాష్ట్రపతి పాలన విధించవచ్చు ఆ రెండు పరిస్థితులు మన రాష్ట్రంలో కూడా ఉన్నాయి" అని ఆయన అన్నారు

అంటే ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందా అని ప్రశ్నించగా మెజారిటీ పోయినందు కు కర్నాటకలో రాష్ట్రపతిపాలన విధిస్తే ప్రతిపక్షాలు గోలపెడుతున్నాయి అని శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించారు

దేశంలో పంజాబ్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో హింసా కాండ తీవ్రరూపం దాల్చిందని దానిని అణచివేయడంలో ప్రభుత్వం విఫలమైందని నక్సలైట్లు పోటీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆయన అన్నారు

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం పట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేస్తూ పెక్కు పరిశ్రమలు ఈ కారణంగా మూతపడుతున్నాయని చెప్పారు

(విద్యారణ్య)

హైదరాబాద్, ఏప్రిల్ 22 "శ్రీ రామారావు తన ఇంటిముందు, తన కొడుకుల-అల్లుళ్ల వివాహం ముందు వున్న కమెండోలను, సెక్యూరిటీ సిబ్బందిని కొలగంటి తలుపుకిరికి ఆయుధాలతో ఎలా తనే ముందు గుడిపోతే తేలుట్టి నుగుతమెంతో [illegible] అని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు వ్యాఖ్యానించారు

గ్రామస్థులకు ఆయుధాల లైసెన్స్‌లు మంజూరుచేసే నిబంధనలను మరింత సులభతరం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి ఆర్ జారీచేసిన ఉత్తర్వు గురించి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి శనివారంనాడు ప్రస్తావించినప్పుడు శ్రీ వెంగళరావు పై విధంగా వ్యాఖ్యానించారు

రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించటంలో ప్రభుత్వం విఫలం చెందిందనీ, ఆ వైఫల్యాలను

ఆదరిండి మహాశ్రీ

కప్పిపుచ్చుకోవటానికీ, ప్రజల దృష్టిని మరోవైపు మళ్ళించటానికి శ్రీ ఎన్ టి ఆర్ ఈ విధమైన ఉత్తర్వు జారీచేసారని ఆయన అన్నారు

శ్రీ ఎన్ టి ఆర్ ధోరణిని చూస్తుంటే రాష్ట్రాన్ని, ప్రజలనూ క్రమేణంగా వుంచే విధంగా కనపడటం లేదని శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించారు గ్రామ స్వయం సంరక్షణ సమితుల ఏర్పాటును ఆయన హేళన చేశారు

"నక్సలైట్ల ప్రాబల్యం బాగా పెరిగిన నిజామాబాద్,వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో ప్రయోగాత్మక రీతిలో అణలు పరచమనండి చూద్దాం. ఆయుధాలు స్వీకరించటానికి ఒక్కరు కూడా ముందుకు రారు" అని కూడా ఆయన చెప్పారు

"సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా 9 మంది పోలీసులు ఒక్క దెబ్బకే నక్సలైట్ల చేతుల్లో చనిపోయారు ఇక ఈ కమిటీలోని ఐదేసి మంది సభ్యులు గ్రామాలను ఏ మాత్రం పరిరక్షిస్తారు" అని ఆయన అన్నారు

అయిదారేళ్ళ నుంచి ముఖ్యమంత్రి పదవిని వెలగలెడుతున్నా శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎన్టీఆర్‌కు ఇంతవరకు అనుభవం రాలేదు అనుభవహీనుడిగా కనబడుతున్నాడాయన అని శ్రీ వెంగళరావు విమర్శించారు

అందరికీ తుపాకులిచ్చేందుకు తుపాకుల కర్మాగారాన్ని ఏర్పాటుచేసే ఆలోచన ఉందని శ్రీ ఎన్టీఆర్ చెప్పిన మాటని ప్రస్తావించగా ఆయన తుపాకుల కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తే రాయలసీమ ప్రాంతంలో అనధికారికంగా బాంబులు, నాటు తుపాకుల కర్మాగారాలు వెలుస్తాయని, అయినా తుపాకుల కర్మాగారం ఏర్పాటు చేయాలంటే అనుమతి మంజూరు చేయాల్సింది కేంద్రమేగా అని శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించారు

ఆయుధాల లైసెన్స్‌ల మంజూరు నిబంధనలను మరింత సులభతరం చేయటం అంటే రాజ్యాంగాన్ని మరింత క్షీణపరచటమే అవుతుందని, ప్రజలప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించటంలో రాష్ట్రప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని ఆయన అన్నారు

ఆదివారం అనుబంధం అందుకొన్నారా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 22 రాష్ట్ర యాదవ, గౌడ, చేనేత, అగ్ని కుల క్షత్రియ, రజక, నాయీ బ్రాహ్మణ, హరిజన, గిరిజన, ముస్లిమ్ తదితర బలహీనవర్గాల మహాసభ ఇక్కడ మే 7న జరుగుతుంది ఉదయం 9 గం కి కళాక్షేత్రంలో ప్రతినిధుల సమావేశం, సాయంత్రం 4 గం కి ఊరేగింపు, 6 గం కి దింఖానా గ్రౌండ్స్‌లో బహిరంగసభ జరుగుతాయి

శ్రీ కె పి రెడ్డయ్య అధ్యక్షతన గల సౌరభ్య సంఘం శ్రీ బంకా వెంకటేశ్వర్లు అధ్యక్షతన గల ఆప్యాన సంఘం మహాసభలను నిర్వహిస్తున్నాయి

బలహీన వర్గాలకు చెందిన ప్రముఖ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు మహాసభలకు హాజరవుతారని శ్రీ రెడ్డయ్య శనివారం పత్రికలవారికి

7న బలహీనవర్గాల సభ

తెలియజేశారు

రాష్ట్ర రాజకీయాల్లో రాబోయే కొద్ది మాసాల్లో సంభవించనున్న పరిణామాల్లో వెనుకబడిన తరగతులు, దళిత, మైనారిటీ వర్గాలు విప్లవాత్మకమైన పాత్ర నిర్వహించవలసి ఉన్న తరుణంలో ఈ మహాసభలు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు

మహాసభల నిర్వహణ సందర్భంగా జరిగిన సన్నాహక సమావేశం చేసిన తీర్మానాలను పత్రికలకు విడుదల చేస్తూ దళిత జనోద్ధారకుడు డా అంబేద్కర్ పేరిట జాతీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని శ్రీ రెడ్డయ్య కోరారు

రిజర్వేషన్‌లను మరో 20 ఎళ్లపాటు కొనసాగిస్తూ, ఇన్నేళ్లుగా అమలుగాని బకాయిలను కూడా అమలుపరచాలని ఆయన అన్నారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల కోసం నియమించిన సంఘాల బి పి మండల్ కమిషన్, మురళీధరరావు కమిషన్ల సిఫార్సులు అమలుపరచాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు 44 శాతం రిజర్వేషన్ ప్రకటించి హైకోర్టు కొట్టివేయడంతో ఊరకుండిపోయిందని, సుప్రీంకోర్టులో సవాలు చేయాలని ఆయన అన్నారు తమిళనాడులో అందరికీ కలిపి 72 శాతం రిజర్వేషన్‌ను అమలుపరచగలుగుతున్నారని శ్రీ రెడ్డయ్య అన్నారు. కేంద్ర సర్వీసుల్లో 2 నుండి 4 శాతం మించి వెనుకబడిన తరగతులవారు లేరని ఆయన చెప్పారు రిజర్వేషన్ల అమలుకు చట్టపరమైన వీల్లు కల్పించాలని ఆయన అన్నారు

బలహీనవర్గాలపై ప్రభుత్వ వేధింపు అధికంగా వుంటున్నదని, చిన్న చిన్న సాకులను అడ్డంపెట్టుకొని 900 మంది బలహీనవర్గాలకు చెందిన అధికారులపై దాడులు జరిపించారని శ్రీ రెడ్డయ్య అన్నారు

బలహీనవర్గాలపై అత్యాచారాలకు అంతు వుండటంలేదని, ఎన్ని జరిగినా ప్రభుత్వం కదలడంలేదని ఆయన అన్నారు

టివీ సీరియల్ మహాభారత్ 7వ పేజీలో

అష్టపది

ప్రజాస్వామ్య దివ్యకాంతి
రాహుగ్రస్తం!
సర్వేశుని శిరసుమీద
భస్మాసుర హస్తం!!
స్వహస్తాల గొంతుమలిమె
శాసనసభ వాణిని!
మార్పుకోరు కాంగ్రెస్ తన
నియంతృత్వ బాణిని!!

- మధుర

కాంగ్రెస్(ఐ) నాయకులలో ముఠా తగాదాలు లేవు

తిరుపతి, ఏప్రిల్ 22: రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) నాయకులలో ఏవిధమైన ముఠా తగాదాలు లేవని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. జనార్దనరెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీలో ముఠా తగాదాలు వున్నట్టు వస్తున్న వార్తలు కేవలం పత్రికల ఊహాగానాలు మాత్రమేనని ఆయన అన్నారు

రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) నాయకులలో ఒక వర్గం వారు ప్రస్తుతం తన నాయకత్వంపై ధ్వజం ఎత్తుతున్న విషయంపై వ్యాఖ్యానించటానికి శ్రీ జనార్దన్‌రెడ్డి తిరస్కరించారు

శ్రీ రామారావు శుష్క వాగ్దానాలను ప్రజలు గమనించాలని, వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు

ఉష్ణోగ్రత
విజయవాడ, ఏప్రిల్ 22·
విజయవాడ 104

గుంటూరు వద్ద శనివారం తెల్లవారుఝామున జరిగిన ట్రాక్టరు ప్రమాదం దృశ్యం
ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం చెందారు

ట్రాక్టర్ ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం

గుంటూరు, ఏప్రిల్ 22 (నవవార్త) గుంటూరు-నర్సరావుపేట మార్గంలో నల్లపాడు సారాయి బాట్లింగ్ కంపెనీ వద్ద శనివారం తెల్లవారుఝామున 3-50 గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు చనిపోయారు

నాదెండ్లమండలంలోని చందవరం గ్రామానికి చెందిన ట్రాక్టరు ధ్వంసమై అందులో ప్రయాణిస్తున్న కాంగ్రెసు కార్యకర్తలు ఇద్దరు మరణించారు. మరో 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు

గత రాత్రి ఇక్కడ జరిగిన కాంగ్రెసు ప్రతాప్రదర్శనకు పోడలై తిరిగి వెళ్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది కడప నుండి తెనాలి వెళ్తున్న ఆర్ టి సి బస్సు ఈ ట్రాక్టరును ఢీకొనడంతో ట్రాక్టర్, ట్రైలర్ తునాతునకలై చెల్లాచెదురయ్యింది

బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసంకాగా కొందరు ప్రయాణీకులు స్వల్పంగా గాయపడ్డారు ట్రాక్టరులోని వారందరూ రోడ్డుప్రక్క పొదలోకి విసిరివేయబడ్డారు చీకట్లో పోలోకారాలు మిన్నుముట్టాయి రైతు లొంత అనిమిరెడ్డి (70) అక్కడికక్కడే మరణించగా మరో రైతు మంకా సుబ్బారెడ్డి (50) ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు

వెదవెంకట్రామిరెడ్డి(40), తిమ్మారెడ్డి కోటిరెడ్డి(50), జి మస్తాన్‌రెడ్డి (37) తీవ్రగాయాలతో ఉన్నారు వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది మిగిలిన 17 మంది ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు

ఈ వార్త తెలిసిన వెంటనే ఆ గ్రామంలోని మహిళలందరూ ఏడుస్తూ ఆసుపత్రికి వచ్చారు

తాలూకా సి ఐ శ్రీ ఎం రవి కేసు దర్యాప్తుచేస్తున్నారు ఈ సంఘటనపట్ల జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభుదాసు, జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీ బాలకోటిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

పాలబాకీతో కత్తిపోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 22 : రు. 250 ల పాలబాకీ తీర్చకుండా వాయిదా వేసుకుంటూ రావడం ఒక వ్యక్తి కత్తిపోట్లకు దారితీసిన ఉదంతం తెలియవచ్చింది.

రామచంద్రనగర్‌కు చెందిన రాగిచర్ల ఆంజనేయులు (45), రాత్రి కత్తిపోట్లకు గురికాగా ఆస్పత్రిలో చేర్చారు అతనికి నటరాజ్ హోటల్ సమీపాన కళ్లజోళ్ల షాపు వుంది.

అతని సోదరుడు పాల మనిషికి రు 250 లు బాకీ పడ్డాడు అతడు మరో చోటికి వెళ్లగా ఆ బాకీ ఆంజనేయులు తీర్చడానికి అంగీకారం కుదుర్చుకొన్నారు అయితే ఆంజనేయులు ఆ డబ్బు కట్టకుండా వాయిదాలు వేస్తూ వస్తున్నాడట రాత్రి 9 గంటల వేళ పాల మనిషి కుమారుడు, మరో ఇద్దరు షాపువద్దకు వచ్చి బాకీ గురించి గొడవ చేయగా ఆయన వారిని తిట్టి, బయటకు గెంటివేశాడట ఆ కోపంతో అర్ధరాత్రివేళ ఆ ముగ్గురు ఇంకా బకిరిద్దరిని వెంటబెట్టుకొని ఆంజనేయులు ఇంటికి వెళ్లి, తలుపు తట్టారట ఎవరో వచ్చారు కాలోట అనుకొని తలుపు తీసి ఆంజనేయులు బయటకు రాగానే అతన్ని లాగి కత్తులతో పొడిచి ఆ ముఠా పారిపోయేందుకు ప్రయత్నించింది. ఇంట్లో వాళ్లు, ఇరుగు పొరుగు వారు లేచి వెంటపడటం, ఇంతలోనే అటుగా రాత్రి గస్తీలో వున్న పోలీసులు రావడంతో, నిందితుల్లో ఇద్దరు పట్టుబడిపోయారు. తక్కినవారు పారిపోగా, వారికోసం గాలిస్తున్నారు. గాయపడిన ఆంజనేయులును ఆస్పత్రిలో చేర్చారు

7వ టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

కంకిపాడుకు చెందిన కూనపరెడ్డి పాండురంగారావు, భార్య శకుంతల కలిసి రాత్రి రెండవ ఆట సినిమా చూసి ఇంటికి తిరిగి వెడుతుండగా, గొడవర్రు రోడ్డులో ట్రాక్టరు ఢీకొనగా పాండురంగారావు అక్కడికక్కడే చనిపోయాడు ఆమె ప్రమాదం నుంచి తప్పించుకొన గలిగింది

మూలపాడుకు చెందిన బి రామచంద్రరావు (25) అనే యువకుడు ఆర్ టి సి బస్సు ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డాడు ఆస్పత్రికి తీసుకొని వెడుతుండగా చనిపోయాడు దర్యాప్తు జరుగుతున్నాయి

ఏజెంట్లు కావలెను

1990 అన్ని రకముల క్యాలెండర్లు, కాలెండర్లు, డైరీలు, అర్జీలు బుక్ వేయు ఏజెంట్లు కావలెను. Chitrkaunan Process Post Box No 381 Sivakasi

అమ్మకానికి

అమ్మకానికి ఉంటుంది. పొన్నవరం పంచాయతీ పరిధిలో గల రిజిస్ట్రేషన్ పత్రాలతో M.O పెంకాం, శ్రీ రాజాల అంబేద్కర్ కాలనీ, పెనుగుదురు 79

పుస్తకాలు

తెలుగుద్వారా ఇంగ్లీషు భాషను ఒక క్రమపద్ధతిలో సులభముగానూ, శాస్త్రీయంగానూ నేర్చుకొనుటకు వస్తక్ ఇంగ్లీషు, తెలుగు స్వలోధిని చదవండి 544 పేజీలు వెల 24 రూ॥ లు కావలసినవారు M O చేయండి వస్తక్ బుక్ డిపో, రాజమండ్రి

Education

BAMS కోర్సులో చేరండి. గవర్నమెంటు ఆయుర్వేదిక్ గ్రేడ్ అల్లోపతి (డిగ్రీ)RMPలను ఫార్మశ్యూ DAMS BIMS MBBS(A) LAMSలను పొందండి ప్రాస్పెక్టు కరిబాక్షుంతైరు 10/ M O ప్రిన్సిపాల్ ఆలిండియాఇంటిగ్రేటెడ్ ట్రయినింగ్ కాలేజి 30బాలాజీవిధి మద్రాసు-82

ఏజెంట్లు కావలెను

1990అన్నిరకములక్యాలెండర్లు మరియుకేలెండర్లకుమంచికమీషన్ పై అర్జీలుసేకరించుఏజెంట్లుకావలెను

Ramesh Kanna Trading Centre, Post Box No 308, Sivakasi-626189

Before the Deputy Commissioner of Labour under Worksmen s Compensation Act ,
Ranga Reddy District
Himayatnagar HYDERABAD
W C No 30 of 1987

Between
Mahankali Sambrajyam & 2 others petitioners
AND
Puligadda Venkata Satyanarayana Murthy
and another Opposite parties

To,
Puligadda Venkata Satyanarayana Murthy s/o Lakshmaiah
Lorry Owner ATK 2373
D No 27 18-80A,
Congress Office Road
Vijayawada-520 002

Please take notice that at the above W C 30/87 stands posted to 2 5-89 at 3 P M for your appearance before the above Office If you fail to appear the same will be decided exparte

M SESHA TALPA SAI
counsel for Petitioners
1-8-208 (Upstairs) Chikkadpally
Hyderabad-20

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

వాల్తేరుడివిజనులోని ఆర్ ఏ-లైనుపై ఐ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు అమలపరచగల కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు(Tender Notice No 3/89/RV/Wat/Engg) కోరబడుచున్నవి

(1) మువిగూడ మరియు బిన్పం-కటక్ స్టేషన్లమధ్య కి.మీ 289 నుండి కి మీ 304 వరకు సెక్షనులో రిమ్యూవల్ ఆఫ్ జాయింట్ స్లీపర్లు మెయ్ వానితో త్రూ రెయిల్ రిమ్యూవల్ (మైగులు పని) మరియు (2) మువిగూడ మరియు బిన్పం-కటక్ స్టేషన్ల మధ్య కి.మీ 289 నుండి కి మీ 304 వరకు, సెక్షనులో పార్షియల్ డీప్ స్క్రీనింగ్ మరియు త్రూ పార్షియల్ లిఫ్టింగ్‌తో త్రూ స్లీపరు రిమ్యూవల్ (మైగులు పని) కొరకు టెండరు

ధరావతు సొమ్ము బటంపెం (1) మరియు (2) లకు క్రమముగా రు 5625/- మరియు రు 7375/- బటం (1) మరియు (2) లకు సుమారు కంట్రాక్టు విలువ రు 225000/- మరియు రు 295000/-

టెండర్లు తేది 18 5-89 సా 3-00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా 3-30 గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

టెండరు ఫారములు (యితరులకు మార్చుకోవరాదు) వివరములను పెట్టు 1వ రు. 50/-(యాభయి రూపాయలు మాత్రం)వంతున డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్, ఆగ్నేయ రైల్వే వారికిగాని లేదా వాల్తేరుడివిజనులోవిశాఖపట్నం మినహా ఏ స్టేషనుమాస్టరు కైనవా చెల్లించి, సదరుశీర్షికన దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదారుని కార్యాలయముమందు పారములు పొందవచ్చును.

మని ఆర్డరు ద్వారా టెండరు ఫారముల ఖరీదు అంగీకరించబడదు.

టెండరు తెరచు తేదీకి ముందు రోజు అనగా 17-5-89 సా. 5-00 గంటల వరకు టెండరు ఫారములు జారీచేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజరు,
(ఇంజినీరింగ్), వాల్తేరు.

Engg. 21/dt. 13-4-89

కర్నాటకఅసెంబ్లీ రద్దు:రాష్ట్రపతిపాలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కర్నాటకలో రాష్ట్రపతిపాలన విధించారు. శాసనసభను రద్దు చేశారు.

దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ శుక్రవారం సాయంత్రం లోక్‌సభలో స్వయంగా ఒక ప్రకటన చేస్తూ, ఇందుకు సంబంధించిన ఒక ప్రకటనపై రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ సంతకం చేశారని చెప్పారు.

గవర్నర్ శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రభుత్వానికి పంపిన నివేదికలో రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులలో రాజ్యాంగ సూత్రాల ప్రకారం ప్రభుత్వం సాగడం అసాధ్యమని పేర్కొన్నట్టు శ్రీ బూటాసింగ్ వెల్లడించారు.

ఈ కారణాల దృష్ట్యా చర్య తీసుకోవలసిందిగాను, రాజ్యాంగం 356 అధికరణం క్రింద రాష్ట్రపతిపాలన విధిస్తూ, శాసనసభను రద్దు చేయవలసిందిగాను గవర్నర్ సిఫార్సు చేశారని మంత్రి తెలిపారు.

గవర్నర్ సిఫార్సుల దృష్ట్యా, కర్నాటకలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా రాజ్యాంగం 356 అధికరణం క్రింద శ్రీ వెంకట్రామన్ రాష్ట్రపతిపాలన విధించారని శ్రీ బూటాసింగ్ అన్నారు

ఏప్రిల్ 19న గవర్నర్ ప్రభుత్వానికి పంపిన నివేదికలో, ఆ తరువాత రాష్ట్రపతికి పంపిన సందేశంలో అధికార పార్టీకి చెందిన 18మంది జనతాదళ్ సభ్యులు, ఒక బిజెపి సభ్యుడు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ ఆర్ బొమ్మయ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారని తెలియజేశారని శ్రీ బూటాసింగ్ వెల్లడించారు

కర్నాటక శాసనసభలో మొత్తం 222 మంది సభ్యులున్నారనీ, స్పీకర్ కాకుండా జనతాదళ్ సభ్యులు 111మంది వున్నారు వీరుగాక జనతాదళ్‌కు 7గురు ఇండిపెండెంట్ శాసనసభ్యులు జనతాదళ్‌కు మద్దతు ప్రకటించారు 19మంది సభ్యులు అధికార పార్టీకి మద్దతు ఉపసంహరించుకొనడంతో జనతాదళ్ బలం 118 (ఇండిపెండెంట్లతో సహా) నుండి మైనారిటీలో పడిందని శ్రీ బూటాసింగ్ చెప్పారు గవర్నర్ అభిప్రాయంలో శ్రీ బొమ్మయ్ నాయకత్వంలోని కర్నాటక మంత్రివర్గానికి శాసనసభలో మెజారిటీ లేదని ఆయన చెప్పారు అంతేగాక కర్నాటకలో మరే ఇతర పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగల స్థితిలో లేదని కూడా గవర్నర్ తమ నివేదికలో తెలియజేశారని ఆయన అన్నారు

శ్రీ బూటాసింగ్ ఈ ప్రకటన చేయడానికి ముందు బొమ్మయ్ మంత్రివర్గ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగింది.

సాయంత్రం ఆరు గంటలకు పలువురు మంత్రులు, అధికార పార్టీ సభ్యులు సభలోకి చేరడంతో ప్రభుత్వ ప్రకటన రావడం ఖాయమని తేలిపోయింది. శుక్రవారం సాయంత్రం వేళలో సాధారణంగా సభ్యులు ఎక్కువమంది వుంటారు. కానీ ఈసారి అలాంటి వాతావరణం లేదు.

సమావేశం 7గంటల వరకు వుందని డిప్యూటీ స్పీకర్ శ్రీ తంబిదురై తొలుత ప్రకటించారు.

అయితే మొదటి ఏడున్నర వరకు, తరువాత మరోగంట వరకు సమావేశాన్ని పొడిగించారు.

శ్రీ జయపాల్ రెడ్డి (జనతాదళ్), శ్రీ నూరేష్‌కురుప్ (సి.పి.ఎం.) సహా కొందరు ప్రతిపక్ష సభ్యులు మాత్రమే సభలో వున్నారు.

సభను ఎందుకు పొడిగించారని వారు ప్రశ్నించారు. 'వారు (అధికార పక్షం) ఒక దారుణమైన ప్రకటన చేయాలనుకుంటున్నారు' అని శ్రీ జయపాల్ రెడ్డి అన్నారు

సభను పొడిగించడానికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హెచ్ కె ఎల్ భగత్ ఒక తీర్మానం ప్రవేశపట్టారు ఓటింగ్‌కు పెట్టగా అనుకూలంగా 66, వ్యతిరేకంగా 4 ఓట్లు వచ్చాయి

శ్రీ భగత్ రెండవసారి తీర్మానం ప్రతిపాదించినపుడు కూడా శ్రీ రెడ్డి ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు అనుకూలంగా 61, వ్యతిరేకంగా 3ఓట్లు వచ్చాయి

శ్రీ బూటాసింగ్ ప్రకటన చేయడానికి లేవగానే 'ప్రభుత్వ చర్య ప్రజాస్వామ్య విరుద్ధం' అని ప్రతిపక్ష సభ్యులు అభివర్ణించారు

తిరగబడిన బొమ్మయ్

రాజీనామా చేసిన దృష్ట్యా అసెంబ్లీ రద్దయింది

దేవరాజ్ అర్స్ మంత్రివర్గం రద్దు కావడంతో 1977 డిశంబరు 31న రెండవసారి రాష్ట్రపతి పాలన క్రిందకు వచ్చింది

గత ఏప్రిల్ 15న శ్రీ బొమ్మయ్ రెండవసారి మంత్రివర్గ విస్తరణ చేశారు దీనితో అంతర్గత విభేదాలు ఉచ్చకెక్కి బొమ్మయ్ ప్రభుత్వ పతనానికి దారి తీశాయి మార్చి 13న 10మందిని శ్రీ బొమ్మయ్ తన మంత్రి వర్గంలో చేర్చుకున్నారు శాసనసభ్యుడు శ్రీ కల్యాణ్‌రావు మొలకెరి ప్రభుత్వానికి తన మద్దతును ఉపసంహరించుకొనడంతో అసమ్మతివాదులు అదే బాటలో నడిచారు 18మంది శాసనసభ్యుల మద్దతు ఉపసంహరణ లేఖలను శ్రీ కల్యాణరావు గవర్నర్‌కు అందజేశారు

ఈ పరిణామాల దృష్ట్యా శాసనసభను రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించవలసిందని గవర్నర్ శ్రీ వెండేకంటి వెంకటసుబ్బయ్య కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు

ఈలోగా కొందరు శాసనసభ్యులు పునరాలోచనలో పడి గవర్నర్‌కు సమర్పించిన లేఖలను ఉపసంహరించుకున్నారు శ్రీ బొమ్మయ్ శుక్రవారం నాడు గవర్నర్‌ను కలుసున్నపుడు తనకు 120మంది సభ్యుల బలం ఉందని చెప్పారు

112మంది జనతాదళ్ సభ్యులు, ఆరుగురు ఉభయ కమ్యూనిస్టు పార్టీల్ల సభ్యులు, ఒక బిజెపి సభ్యుడు, మరో బిజెపి (బాగిర) వర్గ శాసనసభ్యుడు తనను బలపరుస్తున్నారని చెప్పారు

> కర్నాటకలో 8మాసాల బొమ్మయ్ ప్రభుత్వాన్ని కేంద్రం తన స్వహస్తాలతో సజీవంగా సమాధి చేసింది అసెంబ్లీ రద్దయింది కర్నాటక రాష్ట్రం 3వసారి రాష్ట్రపతిపాలన క్రిందకు వచ్చింది మెజారిటీ నిరూపణకు అవకాశం యివ్వాలని శ్రీ బొమ్మయ్ పెట్టుకున్న మొర అరణ్యరోదన అయింది బొమ్మయ్ మాటలలో పట్టవగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు రాష్ట్రపతి చర్యపై సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకొనడానికి కేసు వేయబోతున్నారు. కర్నాటకలో రాష్ట్రపతి పాలనను విధించడం నిరంకుశమని ప్రతిపక్షాలు ధ్వజమెత్తాయి కేంద్రం వైఖరికి నిరసనగా ప్రజా ఉద్యమం నడపడానికి ప్రతిపక్షాలు సన్నద్ధమవుతున్నాయి.

రాష్ట్రపతి పాలన 3వ పర్యాయం

బెంగుళూరు, ఏప్రిల్ 21 శ్రీ ఎస్ ఆర్ బొమ్మయ్ నాయకత్వంలోని జనతాదళ్ ప్రభుత్వం రద్దు కావడంతో కర్నాటక రాష్ట్రం 3వ పర్యాయం రాష్ట్రపతి పాలన క్రిందకు వచ్చింది

1971లో మొదటిసారి రాష్ట్రపతిపాలన విధించారు కాంగ్రెస్ (జె) అప్పటి ఎన్నికలలో ఓడిపోవడంతో ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్

మృతుల అవయవాల వినియోగానికి చట్టం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ఏప్రిల్ 22: మృత దేహం నుంచి అవయవాలను తొలగించి వినియోగించడానికిఅవయవాల మార్పిడికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చట్టం తీసుకువస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ పి సుబ్బయ్య తెలిపారు

నగరంలో అపోలో ఆసుపత్రిలో శనివారంనాడు మూత్రపిండాల వ్యాధుల చికిత్సకు సంబంధించి లిత్‌ట్రిప్టర్ పరికరాన్ని మంత్రి ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు

ప్రైవేటు వైద్య సంస్థలు కార్పొరేట్ ఆసుపత్రులు స్వచ్ఛంద సంస్థలు 10 శాతం ఇన్‌పేషెంట్‌లకు 30 శాతం అవుట్ పేషెంట్‌లకు ఉచితంగా వైద్యం చేయడానికి అంగీకరిస్తే విదేశాలనుంచి వైద్య పరికరాలను దిగుమతికి గాను దిగుమతి సుంకం మినహాయింపుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని ఆయన తెలిపారు

2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం ఆశయాన్ని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కార్పొరేట్ ఆసుపత్రుల సహకారం తీసుకుంటుందని మంత్రి తెలిపారు

గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ప్రజల వైద్య సౌకర్యాలను మరింతగా పెంచడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్‌టి రామారావు పట్టుదలతో కృషి చేస్తున్నాడని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి స్వచ్ఛంద ఆరోగ్యవైద్య సంస్థ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు సహకరించాలని ఆయన కోరారు

ఈలక్ష్యసాధనలో ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు పయనిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు

అత్యంత ఆధునిక వైద్య పరికరాలతో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన చెప్పారు

వైద్య ఆరోగ్య పదుపాయాల విషయంలో మన దేశం అభివృద్ధి చెందిన దేశాలకు ఏమాత్రం తీసిపోదని ఆయన తెలిపారు

అపోలోగ్రూపుఆసుపత్రుల మూత్రపిండాల విభాగం అధిపతి డాక్టర్ ఎం కె మణి మాట్లాడుతూ ప్రతి ఏడాది దేశంలో 40 నుంచి 50 వేల మంది మూత్రపిండాలవ్యాధులవల్లమృతి చెందుతున్నారని ఆసుపత్రులలో మూత్రపిండాల వ్యాధులకు సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు కేవలం ఏడాదికి 2 నుంచి 3 వేల మంది మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు వైద్య సౌకర్యాలను అందించగలుగుతున్నామని ఆయన తెలిపారు

మూత్రపిండాలను విరాళంగా ఇవ్వడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన తెలిపారు

అపోలో ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి తొలుత స్వాగతం పలుకుతూ మృతి చెందిన వారి శరీరాలు మూడురోజుల లోపుగా ఆసుపత్రుల నుంచి తీసుకువెళ్ళనట్లయితే ఆ శవాల అవయవాలను వైద్యకళాశాలలకు విరాళంగా ఇచ్చే విధంగా చట్టం తీసుకురావాలని అన్నారు

అపోలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనిల్ కామినేని వందన సమర్పణ చేశారు

కేంద్ర సహకార బ్యాంక్‌కు ఇవ్వాల్సింది రు. 20 లక్షలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 రైతుల రుణాలపై ప్రకటించిన వడ్డీ రిబేటుకు సంబంధించి 20 లక్షల రూపాయలు మాత్రమే ప్రభుత్వం కేంద్ర సహకార బ్యాంక్ కు ఇవ్వవలసివుందని సహకార శాఖమంత్రి శ్రీ గొల్లపల్లి సూర్యారావు తెలిపారు

శుక్రవారం నాడు విలేఖరులతో మాట్లాడుతూ ఈ బకాయి మొత్తం 53 లక్షల రూపాయలని నాబార్డ్ డిప్యూటి జనరల్ మేనేజర్ ప్రకటించిన విషయం గుర్తు చేయగా ఆ సంగతి తనకు తెలియదని మంత్రి చెప్పారు

యాత్రికులను వంచిస్తున్న మాయ అధికారి అరెస్టు

తిరుమల, ఏప్రిల్ 22 (నవ వార్త) తిరుమలకు వచ్చే యాత్రికులను దొంగలబారి నుండి జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తూ వారిని దోచుకుంటున్న ఒక వంచకుడిని పోలీసులు పట్టుకున్నారు

ఇరుకులవల్లికి చెందిన ఎన్ వి రాజా అనబడే వ్యక్తి తిరుమలకు వచ్చే యాత్రికులను తను ఒక అధికారివని వారికి సరైన మంచినీరు, విద్యుత్ అందుతున్నాయా లేదా అని ప్రశ్నిస్తూ, ఫీజులు కూడా వసూలు చేస్తూ వారి గదులకు దేవస్థానంవారు ఇచ్చిన తాళాలను మార్చించి తన వద్ద ఉన్న మరో తాళం చెవితో గదులను తెరచి గదిలోని విలువైన వస్తువులను దొంగతనం చేయసాగాడు

పోలీసు దర్యాప్తులో ఇతనిని అనుమానించి ఈ నెల 19వ తేదీని పట్టుకొనగా, అతనివద్ద గడియారాలు, బంగారపు నగలు దొరికాయి ఈ కేసును క్రైం ఎస్ ఐ శ్రీ ఎన్ శ్రీనివాసులు దర్యాప్తు చేసారు

మూడులక్షలు స్వాహా: బ్యాంక్ ఉద్యోగిని సస్పెన్షన్

వెంకటగిరి, ఏప్రిల్ 22 మూడు లక్షల రూపాయల మేరకు రికరింగ్ డిపాజిట్ మొత్తాలను స్వాహా చేశారన్న ఆరోపణపై గూడూరు భారతీయ స్టేట్‌బ్యాంక్ బ్రాంచిలో పని చేస్తున్న ఎన్ అండాళమ్మ అనే ఉద్యోగినిని సస్పెండ్ చేశారు స్టేట్‌బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం (తిరుపతి) అధికారులు దర్యాప్తు చేస్తున్నారు

వ్యాయామ ఉపాధ్యాయుని సస్పెన్షన్

పైదాపురం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న జె పి ఎల్ నారాయణ్‌ను నకిలీ యోగ్యతాపత్రాలను దాఖలు చేసి ఉద్యోగం సంపాదించాడనే ఆరోపణపై సస్పెండ్ చేశారు ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతోంది

పిచ్చిగలగుడిపాడులో బాంబుల దాడి

అద్దంకి, ఏప్రిల్ 22 (నవ వార్త) అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలోని పిచ్చిగలగుడిపాడు గ్రామంలో బాంబులు దాడి జరగగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు తెలుగుదేశంకు చెందిన ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు

గ్రామస్థుల కథనం ప్రకారం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి చెందిన శ్రీ శానం వెంకటేశ్వర్లు గెలుపొందినప్పటి నుండి ఈ కక్షలు బయలుదేరాయి

తెలుగుదేశం పార్టీకి తాటి రమణయ్య నాయకత్వం వహించగా, శానం వెంకటేశ్వర్లు, కొమ్మారెడ్డి అంజిరెడ్డి కాంగ్రెస్‌కి నాయకత్వం వహిస్తున్నారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది మీద 15మంది తెలుగుదేశం కార్యకర్తలు ఆకస్మికంగా దాడి చేసి బాంబులు విసిరారని గ్రామస్థులు తెలిపారు దాడిలో కొమ్మారెడ్డి అంజిరెడ్డి (45), కొమ్మారెడ్డి లలిత కుమారి (3), కొమ్మారెడ్డి రఘుబాబు (20), పల్లెల అంజమ్మ (40) గాయపడ్డారు

తెలుగుదేశానికి చెందిన కొప్పి అప్పలస్వామి (60), కొప్పి వెంకటేశ్వర్లు (40)లు స్వల్పంగా గాయపడ్డారు

గాయపడ్డ వారిని అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు

తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల తగాదాల వల్లనే దాడి జరిగిందని పోలీసులు తెలిపారు అద్దంకి సి ఐ శ్రీ కె బాబురావు ఆధ్వర్యంలో ఎస్ ఐ శ్రీ ఎస్ కె రాజు దర్యాప్తు చేస్తున్నారు

ప్రజాస్వామ్య ప్రదర్శన

బీజింగ్, ఏప్రిల్ 22 గత శనివారంనాడు మరణించిన హుయాన్‌బంగ్ అంత్యక్రియలకు సన్నాహాలు గ్రేట్‌హాల్ ఆఫ్ ది పీపుల్ వద్ద జరుగుతుండగా వేలాది విద్యార్థులు ప్రజాస్వామ్య అనుకూల నినాదాలు చేసారు

మాజీ ప్రధాని చౌఎన్‌లై 1976లో మృతికి సంతాపం తెల్పేందుకు వేలాది మంది గుమికూడిన దరిమిలా మళ్ళీ ఒక నాయకుని మృతికి అంతమంది చేరడం యిదే ప్రథమం అంటున్నారు

సరిహద్దు సంఘటనపై ఉన్నతస్థాయివిచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : : ఈ నెల 7న అస్సాం-నాగాలాండ్ సరిహద్దున గుర్తు తెలియని కొందరు సాయుధులు జరిపిన దాడి సంఘటనపై ఉన్నత స్థాయి విచారణకు కేంద్రం నిర్ణయించింది.

తీవ్రమైన ఈ సంఘటనలో స్త్రీలతో సహా 25 మంది చనిపోయారు.

సీనియర్ సెంట్రల్ ఆఫీసర్ ఈ విచారణను జరుపుతారని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ సంతోష్ మోహన్‌దేవ్ లోక్‌సభలో సావధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

రంగా చరిత్రతో విప్లవమిత్ర!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 22 తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి, నటసార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు సంచలనం సృష్టించాలమకొంటున్న "విశ్వామిత్ర" చిత్రానికి పోటీగా "విప్లవమిత్ర" చిత్రాన్ని నిర్మించదలుచుకొన్నట్లు మాజీ మంత్రి, కంతకాలం తెలుగుదేశం పార్టీలో ప్రముఖ భూమిక వహించిన శ్రీ చేగొండి హరిరామ జోగయ్య (హరిబాబు) ప్రకటించి వున్నారు

విప్లవమిత్ర చిత్రానికి సంబంధించి స్క్రిప్టు, ఇతర మౌలికమైన సాధన సంపత్తి అంతా సిద్ధం అవుతూ వుంది శ్రీ రామారావు కూడా దాదాపుగా అన్నీ సిద్ధం చేసుకొని "మూఢం" వెళ్ళాక, మే రెండవ వారంలో నిర్మాణాన్ని ప్రారంభించమన్నారని తెలిసింది విజయదశమికి విడుదల చేస్తామని ఆయన స్వయంగా విజయవాడలో చెప్పారు

శ్రీ హరిబాబు నిర్మించబోయే విప్లవమిత్ర చిత్రం దాదాపుగా "రంగా" చరిత్రను పోలి వుంటుందని చెబుతున్నారు

రాజకీయ ప్రధానమైన విప్లవమిత్ర చిత్రంలో నిరంకుశ పాలకునిపై తిరుగుబాటు ప్రధాన కథాంశంగా వుంటుందని చెబుతున్నారు.

కీ. శే. వంగవీటి మోహనరంగారావు రెండేళ్ల క్రితం తొలిసారిగా 'చైతన్యరథం' పేరిట చిత్రాన్ని నిర్మించారు.

"రంగా" చరిత్రపై శ్రీమతి రత్నకుమారి కూడా ఒక చిత్రాన్ని నిర్మించాలన్న ఆలోచనలో వున్నారని, ఈలోగా శ్రీ హరిబాబుకూడా అదే నిర్ణయానికి వచ్చారని తెలియవచ్చింది. శ్రీ హరిబాబు కొద్ది రోజుల్లో శ్రీమతి రత్నకుమారితో తన సినిమా విప్లవమిత్రకు సంబంధించిన కొన్ని అంశాలపై చర్చలు జరుపనున్నారని తెలిసింది. ఈ సమావేశం జరిగాక విప్లవమిత్రకు సంబంధించిన మరి కొన్ని అంశాలు వెలుగులోనికి రావడంతోపాటు, శ్రీమతి రత్నకుమారి ఆలోచనలకు కూడా ఒక రూపం ఏర్పడవచ్చు

పెద్దారవీడుమండలంలో విత్తనాల పంపిణీ

మార్కాపురం ఏప్రిల్ 22 (నవవార్త) రాబోవు ఖరీఫ్ సీజన్‌కు పెద్దారవీడు మండల రైతాంగానికి అవసరమైన ఎరువులు పురుగు మందులు విత్తనాలు సరఫరా చేయాలని ఆందుకుగాను వ్యవసాయోత్పత్తి ప్రణాళికనొకదానిని రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారులకు ఇటీవల సమర్పించినామని సజ్జ 2 226 టన్నులు కంది 1 872 టన్నులు చేయాలని మండల కరువు పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ యమ్.సి హెచ్ సుబ్బరాయుడు శనివారంనాడు జరిగిన మండల ప్రజాపరిషత్ సభ్య సమావేశంలో తెలియపరచినారు.

విత్తనాల పంపిణీ సింగిల్ విండోల ద్వారా పంపిణీ అయితే బాగుండేదని. కానీ డబ్బు లేనందున వారలకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఋణసౌకర్యం కల్పించినచో. రైతులకు వారి గ్రామాలలోనే విత్తనాలు సరఫరా చేయటం వీలుపడుతుందని. అది కూడా వీలుకాక పోయినచో, త్వరలో మార్కాపురం, కంభం, యర్రగొండ పాలెం పట్టణాలలో జిల్లా మార్కెటింగ్ సంస్థవారు అమ్మకపు డిపోలు ప్రారంభిస్తారని తెలుస్తుందని అప్పుడు రైతులు ఎవరికి వారే డిపోనుండి కొనుగోలు చేయటానికి అవకాశముంటుందని శ్రీ సుబ్బారాయుడు అభిప్రాయపడినారు.

శాంతిబాహిని దాడిలో 14మంది మృతి

ఢాకా, ఏప్రిల్ 22 పేర్పాటువాదులైన కొందరు గిరిజన తీవ్రవాదులు 14మందిని దక్షిణ బంగ్లాదేశ్‌లోని బిట్టగాంగ్ పర్వతశ్రేణివద్ద చంపివేశారు దీనితో 4నెలలుగా ఉన్న ప్రశాంతతకు విఘాతం ఏర్పడింది

పోలీసుల కథనం ప్రకారం నిషిద్ధ శాంతి బాహినికి చెందినవారు 2గ్రామాలపై దాడి చేసి 14మందిని కాల్చి చంపి, 50మందిని గాయపర్చారు వీరితో జరిగిన ఎదురుకాల్పులలో శాంతి బాహినికి చెందిన ముగ్గురు తీవ్రవాదులను సైనికులు చంపివేశారు.

నలుగురు బోడో ఉగ్రవాదుల హతం

గౌహతి, ఏప్రిల్ 22 : అస్సాంలోని కీక్రాజార్ జిల్లాలోని నిల్‌గార్-కైలా ప్రాంతంలో బోడో ఉగ్రవాదులకు, పోలీసులకు మధ్య శుక్రవారం జరిగిన ఎదురు కాల్పులలో నలుగురు ఉగ్రవాదులు నేలకొరిగారు. కాగా ఈ సంఘటనలో మరి కొందరు గాయపడ్డారు.

బోడో ఉగ్రవాదులు పొదలమాటున పొంచిఉండి పోలీసు బృందాలపై కాల్పులు జరపడంతో వారు ఎదురు కాల్పులు జరిపినట్లు ఇక్కడకు అలస్యంగా అందిన వార్తలు సూచిస్తున్నాయి.

స్నానాల రేవు వద్ద వృద్ధుని శవం

భద్రాచలం, ఏప్రిల్ 22 (నవ వార్త): భద్రాచలంలో స్నానాల రేవు వద్ద ఒక గుర్తు తెలియని వృద్ధుని మృతదేహాన్ని ఇనుకలో పడి వుండగా పోలీసులు కనుగొన్నారు. మృతుని వయస్సు 50 సంవత్సరాలు వుంటుంది. అతని వంటిపై తెల్ల చొక్కా, తెల్ల పంచె వున్నాయని ఎస్.ఐ. శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

చీలికదిశలో రాష్ట్ర జనతాదళ్

హైదరాబాద్, ఏప్రిల్ 22 : జనతాదళ్ రాష్ట్రశాఖలో చీలిక అనివార్యంగా కనపడుతోంది. తెలుగుదేశంను వ్యతిరేకించే కార్యకర్తలు రేపు ఆదివారం సమావేశమౌతున్నారు. తమ సమావేశంలో వారు తెలుగుదేశంతో పొత్తును వ్యతిరేకిస్తూ, స్వతంత్రంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

ఈసమావేశానికి ప్రముఖ సోషలిస్టు, జనతాదళ్ రాష్ట్ర నాయకుడు శ్రీ ఎం. రామచంద్రరావు అధ్యక్షత వహిస్తారు ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు హాజరౌతారని సమావేశ కన్వీనర్‌లు శ్రీ ఎం నారాయణదాసు, శ్రీ ఎ రామరాజు తెలిపారు

పూర్వపు జనతాపార్టీ మాదిరిగా ఇప్పటి జనతాదళ్ తెలుగుదేశం పార్టీకి గుడ్డిగా మద్దతునిస్తోందని వారు విమర్శించారు

ఇటీవల రాష్ట్ర జనతాదళ్ పార్టీ నుంచి రాజీనామా చేసిన శ్రీ పి హెచ్ కాంతారావును రాష్ట్ర జనతాపార్టీ కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్ సత్యనారాయణరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు

అనకాపల్లి మండల ఉపాధ్యాయుల సభ

కశింకోట ఏప్రిల్ 22 (నవవార్త) : అనకాపల్లి మండల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం ఆదివారం పెద్దిరాజుపేట యు పి స్కూల్ దగ్గర జరిగింది

శ్రీ కె సత్యారావు ఫెడరేషన్ కార్యదర్శి ప్రవేశ పెట్టిన కృషి నివేదికను చదివారు శ్రీ ఎస్ వీరభద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పి ఆర్‌సి బకాయిలు చెల్లించుట 1987 నుండి ఎయిడ్‌లోని అడ్మిట్ అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపు ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కలిగించుట మొదలైన సమస్యలు తక్షణమే పరిష్కరించ

ఖమ్మంజిల్లా జర్నలిస్టుల ఆటల పోటీలు

పాల్వంచ, ఏప్రిల్ 22 (నవవా-
కిన్నెరసానిలో జరిగిన ఖమ్మం
ల్లా జర్నలిస్టుల ఫన్ని ఆటలపోటీ-
ఎంతో ఆనందోత్సాహాల మధ్య
ముగిశాయి. ఈ ఆటల పోటీలను
ద్రావలం పి.టి.ఐ. ప్రముఖ జర్న-
స్టు శ్రీ టి.వి.జి.ఆర్.కృష్ణమూర్తి
గారంభించారు.

మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీ-
మొదటి బహుమతి శ్రీ జైనుల్లా
ఆంధ్రపత్రిక పాల్వంచ) కు లభించగా
ండవ బహుమతి శ్రీ జి.రాములు
ఉదయం కొత్తగూడెం)కి లభించింది.

ఫ్రాగ్ రన్నింగ్ పోటీలో ప్రథమ
తీయ స్థానాన్ని సూర్యనారాయణ
ఈనాడు, కొత్తగూడెం) ఋషికే-
శ్వరరావు(ఈనాడు, వెంకటాపురం)
లుపొందారు. 'కాయిన్-ఇన్-వాట-
' ఆటల పోటీలో శ్రీ వి.వి.రావు
ఆంధ్రపత్రిక కొత్తగూడెం) ప్రథమ
థానం, శ్రీ సాగర్ (ఆంధ్రభూమి,
పాల్వంచ)కు రెండవస్థానం లభించా-
ది.

నూదిదారం పోటీలో శ్రీ
స్ వి.చారి. (ఉదయం,పాల్వంచ)
భించింది. కప్పగంతుల ఆటలో
మొదటి బహుమతి శ్రీ చలపతి
ఈనాడు, మమ్కూర్)కు లభించగా
తీయ స్థానాన్ని శ్రీ జైనుల్లా
లుపొందారు.

కర్రాబిల్లా ఆటల పోటీలో శ్రీ
రాములు మొదటి స్థానం, శ్రీ
జైనుల్లా రెండవ స్థానం లో గెలు-
పొందారు. పాటల పోటీల్లో మొదటి
బహుమతి శ్రీ గణాశంకర్ (ఈనా-
డు, మణుగూర్) లభించగా రెండవ
బహుమతి శ్రీ చిన్న ఇల్లందు ప్రభకు
లభించింది. హాస్య పోటీల్లో శ్రీ భర-
త్ (ఆంధ్రపత్రిక, ఇల్లెందు)కు రాజే-
శ్వర్‌కు లభించగా ద్వితీయ స్థానాన్ని
శ్రీ వి.వి.రావు, శ్రీ జైనుల్లా, శ్రీ
జి.రాములుకు లభించాయి.

కవితల పోటీల్లో శ్రీ గణాశం-
కర్, శ్రీ శ్రీధర్ విజయం సాధిం-
చారు. చివరగా నిర్వహించిన వాగుడు
పోటీల్లో శ్రీ జైనుల్లాకు మొదటి
బహుమతి శ్రీ జి.రాములుకు రెండవ
బహుమతి లభించాయి.

1989-90 ఫన్ని గేమ్స్ ఛాంపి-
యన్ షిప్ పాల్వంచ ఆంధ్రపత్రిక
విలేకరి శ్రీ జైనుల్లాకు షీల్డు లభిం-
చింది. పోటీల అనంతరం నిర్వా-
టుచేసిన ఒక కార్యక్రమంలో కొత్త-
గూడెం ఆల్ ఇండియా రేడియో
స్టేషన్ డైరెక్టర్ శ్రీ పద్మనాభరావు
మాట్లాడుతూ ఆటల పోటీలో గెలు-
పొందిన విజేతలకు తమ అభినందలు
తెలియజేశారు. ఈ కార్యక్రమంలో
పాల్వంచ పి.ఆర్.ఓ. శ్రీ ప్రమోద-
రావు, డి.పి.ఆర్.ఓ.లు పాల్గొన్నారు.
గెలుపొందిన విజేతలకు బహుమతు-
లు శ్రీ పద్మనాభరావు అందజేశా-
రు. కార్యక్రమానికి శ్రీ వి.వి.రావు
అధ్యక్షత వహించారు. శ్రీ బాబ్జి
(ఆంధ్రపత్రిక, కొత్తగూడెం) వందన
సమర్పణ గావించారు.

లక్షా25వేలఆస్తి చోరీ

బూర్గంపాడ్, ఏప్రిల్ 22 (నవ
ర్త) : వెలేరుపాడు మండలంలోని
దకూరు గొమ్ము గ్రామంలోని కుంచు
పం వాగేశ్వరరావు అనే పెద్దరైతు
టిలో దొంగలు పడి లక్షా 25 వేలు
బువ చేసే బంగారం, వెండి, నగదు,
ట్టలు, ఇతర వస్తువులను దోచుకు
యారు.

అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో
వాగేశ్వరరావు, అతని కుటుంబ
భ్యులు ఇంటి ముందు పడుకొని
ండగా దొంగలు ఇంటి వెనుక మండి
పలికి ప్రవేశించి దేవుడి గదిలో వున్న
ంకు పెట్టెలు, ఇనుప బీరువాను
క్కడకు రెండు కిలోమీటర్లదూరం
మకు వెళ్లి వాటిని పగులగొట్టి
కుపోయారని తెలిసింది.

ఇనుప బీరువాలో వున్న 38
లాల బంగారం, 235 తులాల వెండి,
1400 నగదు, రు.2 వేలు విలువ
సే బట్టలను దోచుకుపోయారు.

ఈ దొంగతనం పెద్ద ముఠా
సివుంటుందని వెలేరుపాడు పోలీసు
స్.ఐ. శ్రీ పరిత్నం తెలిపారు.

దొంగతనం జరిగిన స్థలాన్ని
ఎస్.పి. శ్రీ రాజమల్లారెడ్డి కొత్త
డెం డి.ఎస్.పి.లు సందర్శించారు

అశ్వారావుపేట సి.ఐ. శ్రీ బాలయ్య
ఆధ్వర్యంలో వెలేరుపాడు ఎస్.ఐ. శ్రీ
రత్నం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరి పాయలో గుర్తుతెలియని శవం

మణుగూరు ఏప్రిల్ 22 :(న-
వవార్త) : మణుగూరు మండలం-
లోని కొండాయిగూడెం గ్రామంవద్ద
గోదావరి పాయలో ఒక గుర్తుతెలియని
వ్యక్తి శవాన్ని పోలీసులు కనుగొన్నారు.
శవం వది, పదిహేను రోజుల నుండి
నీటిలో నాని ఉండటంతో పాచిన-
ట్టిపోయిందని ఎస్.ఐ. శ్రీ ఓబుల-
రెడ్డి తెలిపారు. మృతుని వంటిమీ-
ద బట్టలులేవని, గడ్డం పెరిగివుందని,
మీసాలులేవని, చర్మం ఊడిపోవడతో
మాంసం, ఎముకలు కనిపిస్తున్నాయని
ఆయన తెలిపారు.

శవాన్ని తరలించడానికి వీలు-
కాకపోవడంతో డాక్టరునే అక్కడికి
రప్పించి శవపరీక్ష చేయించామని
ఆయన తెలిపారు.

మృతుని వయస్సు 30 సంవత్స-
రాలు ఉండవచ్చని డాక్టరు తెలిపారు.

నవతాపబ్లిక్ స్కూల్‌లో అష్టావధానం

పాల్వంచ, ఏప్రిల్ 22 (న-
వవార్త) : స్థానిక నవతా పబ్లిక్
స్కూల్‌లో మానస గేమ్స్, కల్చరల్
అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన
అష్టావధాన కార్యక్రమంలో రాజమం-
డ్రికి చెందిన డాక్టరు చిర్రావూరి
రామశర్మ పాల్గొన్నారు. ఆయన-
ను పాఠశాల కరస్పాండెంట్ శ్రీ
ప్రభుకుమార్ దుశ్శాలువతో సన్మా-
నించారు. శ్రీ రామశర్మకు నగదు,
బహుమతులను కూడా అందజేశారు.

పృచ్ఛకులుగా శ్రీ గోపాలకృష్ణ-
మూర్తి, శ్రీ ఎస్.రాఘవాచార్యులు,
శ్రీ యు.కృష్ణారావు, శ్రీ ఎ.నర-
సింహారావు, శ్రీ జి.నర్సయ్య, శ్రీ
ఎస్.ప్రభాకరరావు, శ్రీ ఎమ్.వెంక-
టశేషయ్య, శ్రీ శేషపణిశర్మ పాల్గొ-
న్నారు.

పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు శ్రీ
రామశర్మ చమత్కారంగా, చాకచ-
క్యంగా జవాబులిచ్చి శ్రోతలను ముగ్ధు-
లు చేశారు.

శ్రీరాంమూర్తి అధ్యక్షత వహిం-
చారు. శ్రీ షేక్ మహబూబ్ కమల్
స్వాగతం పలికారు.

రు. 35 లక్షల మిగులు బడ్జెట్

నెల్లూరు, ఏప్రిల్ 22 : నెల్లూ-
రు మున్సిపాలిటీ 1989-90 సంవ-
త్సరం బడ్జెట్ 35 లక్షల 12 వేల
రూపాయల మిగులుతో ముగియగల-
దని అంచనా వేయబడినట్లు గురు-
వారం జరిగిన ప్రత్యేక సమావేశంలో
మున్సిపల్ చైర్మన్ శ్రీ తాళ్లపాక
రమేష్‌రెడ్డి వివరించారు. 1989-90
బడ్జెట్ ఎస్టిమేటు 80 లక్షల నలభై
వేల నిల్వతో ప్రారంభమై 8 కోట్ల 86
లక్షల 72 వేలు జమకాగా, 9 కోట్ల
32 లక్షలు ఖర్చు అయినట్లు కూడా
శ్రీ రమేష్‌రెడ్డి తెలియజేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో
మున్సిపాలిటీకి వివిధ వన్నుల ద్వారా
3 కోట్ల 36 లక్షల 70 వేల
రూపాయలు జమ రాగలదని ఆయన
వెల్లడించారు. ప్రారంభ నిల్వతో
కలిపి 9 కోట్ల 67 లక్షల 13
వేల రూపాయల రాబడి నుండి 9
కోట్ల 32 లక్షలు ఖర్చు చెయ్యగా
35 లక్షల 12 వేలు మిగులు
వుండగలదని ఆయన తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి 1 కోటి 90
లక్షలు, మంచినీటి సరఫరా కోసం
కొత్త మినీ స్కీములకు కొత్త బోర్లు,
డ్రైన్ల నిర్మాణానికి 94 లక్షల యూబై-
వేలు, విస్తరిస్తున్న పట్టణ ప్రాంతంలో
కొత్త లైన్లు వేసి, విద్యుత్ దీపా-
లు ఏర్పాటు చేయుటకు, పరికరాలు
కొనుగోలుకు 69 లక్షల 30 వేలు,
మార్కెట్‌లో గంజి ఖానాలు మరి-
యు షెడ్డు రూములకు 54 లక్షల 51
వేలు, ప్రాథమిక పాఠశాలల్లో అదనపు
వసతి మరియు ఫర్నిచర్ ఏర్పాటుచే-
యుటకు 22 లక్షలు, మరుగుదొడ్లు,
మూత్రశాలలు, దోబీఖానాలకు 20
లక్షల 30 వేలు, భవనాల నిర్మాణా-
నికి 11 లక్షల 78 వేలు, హైస్కూ-
ళ్ల భవనాల కోసం 12 లక్షల 72
వేలు ఖర్చు చెయ్యటం జరుగుతుంద-
ని, ముఖ్యంగా పట్టణంలో మంచినీటి
కొరత లేకుండా చెయ్యాలన్నదే తమ
ఇక్ష్యమని ఆయన చెప్పారు.

అలాగే బైరాగి మరంలోని
స్థలం స్వాధీనం చేసుకోవటానికి
అయ్యే ఖర్చు మున్సిపాలిటీ
భరించాల్సింది, ఆత్మకూరు బస్టాండు
వద్ద నుండి ఎర్రుపలరేవు సంఘం వరకు
మినీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి, కన-
కమహల్ జంక్షన్ నుండి న్యూటాకీస్
జంక్షన్ వరకు రోడ్డు వెడల్పు
చేయటానికి స్థలము స్వాధీనపరుచు-
కొనుటకు, భక్తవత్సల నగర్ నుండి
రామలింగా పురం వరకూ అంతర్గత
బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయడానికి,
విజయమహల్ రైల్వేగేటు లెవెల్
క్రాసింగ్ వద్దనున్న రైల్వేలైనుపై బ్రిడ్జి
నిర్మాణానికి మున్సిపాలిటీ చెల్లించ
వలసిన వాటా పేరిట 50 లక్షలు
కేటాయించబడినట్లు కూడా శ్రీ
రమేష్‌రెడ్డి వెల్లడించారు.

1988-89 సంవత్సరం రియలైజ్డ్ బడ్జెట్

25 లక్షల 87 వేల నిల్వతో
ప్రారంభమై 8 కోట్ల 16 లక్షల 75
వేలు జమ కాగా, 7 కోట్ల 62
లక్షల 22 వేలు ఖర్చు చెయ్యగా
80 లక్షల 40 వేల మిగులుతో
ముగిసినట్లు ఆయన తెలియజేశారు.

బడ్జెట్‌పై కె. వి. ప్రతిస్పందన!

మున్సిపల్ బడ్జెట్‌లో షెడ్యూ-
ల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల
వారికి, రజకులకు తీవ్ర అన్యాయం
జరిగినట్లు వారికి సంబంధించిన అభి-
వృద్ధి కార్యక్రమాల్లో అధికారులు ఆస-
క్తి కనబరచటంలేదని నెల్లూరు శాసన
సభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి
తీవ్రంగా విమర్శించారు.

అయితే ఆయన సమావే-
శం ముగిసేంతవరకూ సమావేశంలో
లేకపోవటం, ఆయన ప్రసంగం,
విమర్శ అనౌచిత్యమని అధికార
పక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తారు.
అయితే ప్రతిపక్షాలకు సంబంధించిన
కాంగ్రెస్ కౌన్సిలర్ల నాయకురాలు
శ్రీమతి చివుకుల సహన అధికార
పక్ష కౌన్సిలర్లు సహనం కోల్పోయి
అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని,
అది గౌరవనీయుడైన శాసనసభ్యుడు
సభనుండి నిష్క్రమించిన తరువాత
ఈ విమర్శలు చాల శోచనీయమని
విమర్శించారు.

అయితే కౌన్సిల్ సమావేశానికి
అధ్యక్షత వహించిన శ్రీ తాళ్లపాక
రమేష్‌రెడ్డి మాత్రం ఆమె విమర్శతో
తీవ్రంగా రెచ్చిపోయి తాము ఎం.
ఎల్. ఏ. పై వ్యక్తిగత విమ-
ర్శలేమీ చేయటం లేదని, ఆయన
ప్రసంగం మీదనే చర్చ సాగుతుందని,
అది అలాగే కొనసాగాలని ఆవేశంగా
రూలింగ్ ఇచ్చారు.

టి.టి.డి.ఉద్యోగుల వ్యతిరేక విధానం

తిరుమల, ఏప్రిల్ 22 (నవవార్త) :
గత రెండేళ్లుగా తిరుమల తిరుపతి
దేవస్థానం ఉద్యోగులను యాజమాన్యం
ఇబ్బందులకు గురిచేస్తోందని ఉద్యోగుల
సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ
ఎ చెంగారెడ్డి ఒక ప్రకటనలో తెలియ
జేశారు

తమ న్యాయమైన హక్కుల కోసం
ఉద్యోగులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా
యాజమాన్యం అప్రజాస్వామికంగా
వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు.

ఈ రెండేళ్లలో ఉద్యోగులకు
సంబంధించిన అనేక రాయితీలను
ఉపసంహరించుకున్నారని, ఇంటి అద్దె
అలవెన్సును కుదించారని, ప్రమోషన్లను
నిలిపి వేశారని ఆయన ఆరోపించారు.

కొత్తగా నియామకాలకు ప్రభుత్వం
అనుమతి ఇచ్చినా వాటిని అమలు
చేయలేదని, ఆయన తెలిపారు.

ఇళ్ల స్థలాలు మంజూరు
చేయడంలో యాజమాన్యం జాప్యమం
చేస్తోందని, కోర్టు ఉత్తర్వులను సైతం
ఖాతరు చేయడం లేదని ఆయన
తెలిపారు

చట్టపరంగాఉద్యోగులకు రావలసిన
కరువు బత్తెం ఇవ్వడానికి నిరాకరించారని
ఆయన తెలిపారు. నిరాకరణ విష
యంలో శ్రీ కృష్ణమూర్తి, శ్రీ ఆర్.
ఎస్.చౌదరికుటిలనీతిని అవలంబించారని
శ్రీ చెంగారెడ్డి ఆరోపించారు

డిప్యుటేషన్‌పైప్రభుత్వఉద్యోగులను
రప్పించడం ఆపివేయాలని ఉద్యోగులు
ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నా
యాజమాన్యంపట్టించుకోలేదని ఆయన
తెలిపారు.

దేవస్థానం యాజమాన్యం అవలంబి
స్తున్న ఉద్యోగుల వ్యతిరేక విధానాలకు
నిరసనగా ఉద్యోగులందరు సమైక్యంగా
ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైం
దని ఆయన తెలిపారు.

తమ హక్కుల సాధన కోసం
పోరాటందుకుఉద్యోగులుసిద్ధమవ్వాలని
ఆయన పిలుపునిచ్చారు.

15 వేల చోరీ

పాల్వంచ, ఏప్రిల్ 22 (నవవార్త) :
స్థానిక ఎక్సిబిషన్ ఎలైడ్ ఇంజనీరింగ్
కార్పొరేషన్ కార్యాలయంలో రు.15
వేల దొంగతనం జరిగిందని ఆ కంపెనీ
ఇంజనీర్ శ్రీ జి.ఎస్.భల్లా తెలిపారు.

ఉదయం 8 గంటల ప్రాంతంలో
ఆఫీసు పనిమీద తాను కె.టి.పి.ఎస్.
ప్లాంట్‌కి వెళ్లానని, తిరిగి ఒంటిగంటకు
వచ్చేసరికి తలుపులు తీసు వున్నాయని,
సూటుకేసులో వున్న మూడు రు.5
వేల కట్టలు దొంగతనం అయ్యాయని
శ్రీ భల్లా తెలిపారు.

గట్టాయిగూడెంలో ప్రాథమిక పాఠశాల

ఇక్కడకు సమీపంలోని గట్టాయి
గూడెంలోరు.1.20వ్యయంతోనిర్మించి
న ప్రాథమిక పాఠశాల భవనానికి
ఎ.పి.స్టీల్స్ చైర్మన్, కొత్తగూడెం శాసన
సభ్యుడు శ్రీ కోనేరు నాగేశ్వరరావు
ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు
సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి
కార్యక్రమాలను చేపట్టిందని ఆయన
అన్నారు.

మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు
శ్రీనూనావత్ కిషన్ ప్రసంగించారు.
మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కిలారు
నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వందన
సమర్పణ చేశారు

పి. సుందరరామిరెడ్డి కొత్త బాధ్యతలు

వెంకటగిరి, ఏప్రిల్ 22 : (న-
వవార్త) : అఖిల భారత పట్ట-
ణ గ్రామీణాభివృద్ధి కేంద్రం దక్కిలి
మండల శాఖ అధ్యక్షునిగా దక్కిలి
నివాసి శ్రీ పి. సుందరరామిరెడ్డిని
కేంద్ర ప్రభుత్వం వారు నియమిం-
చినట్లు తెలిసింది.

వెంకటగిరిలో అన్నదానం

సాయి భక్తుడు, తత్వవేత్త
ఆచార్య భరద్వాజ వృతికి సంతాప
సూచకంగా వెంకటగిరిలోని షిర్డీ
సాయిబాబా ఆలయంలో పౌరులకు
అన్నదానం చేశారు.

అనంతరం సంతాప సభ నిర్వ-
హించారు.

ప్రముఖుల జేబులు కత్తిరింపు

చీరాల, ఏప్రిల్ 22 : (నవవార్త):
కారంచేడులో శ్రీదగ్గుపాటి చెంచు
రామయ్య కర్మకాండల సందర్భంగా
హాజరైన పలు పురు ప్రముఖుల
జేబులను ఎవరో కత్తి రించిన విషయం
తెలియవచ్చింది

ముఖ్యమంత్రితోపాటు సినీనటులు
శ్రీ బాలకృష్ణ, శ్రీ మురళీ మోహన్
రావడంతో వారిని చూడడానికి ఎగబడిన
ప్రజల జేబులను కూడా కత్తిరించారు

సర్వశ్రీ పి కోటేశ్వరరావు, పి.
వెంకయ్య, కె. వెంకటేశ్వరరావు, శిరరాం
ప్రసాద్‌లు ఒక్కొక్కరు సుమారు రు.
500పోగొట్టుకున్నారని తెలిసింది మొ
త్తం మీద పిక్‌పాకెటింగ్ ద్వారా రు.20
వేలు తస్కరించారని తెలిసింది.

దాదాపు 4 గురు డి.ఎస్.పి లు 30
మంది ఎస్.ఐ.లు, 300 మంది కాని
స్టేబుల్స్‌తో బందోబస్తుఏర్పాటు చేసినా
జేబుదొంగతనాల కార్యక్రమం నిరాటం
కంగా కొనసాగింది.

కాలు నరికిన కేసులో ఒకనిఅరెస్టు

చీరాల, ఏప్రిల్ 22 (నవవార్త) :
స్థానిక శాంతినగర్‌లో వారిచర్ల ప్రకాశం
(50) అనే వ్యక్తి కాలు నరికిన కేసుకు
సంబంధించి పాతురాజు అనే వ్యక్తిని
చీరాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్
కు పంపారు. పాతకక్షల మూలంగా ఈ
అఘాయిత్యం జరిగినట్లు పోలీసులు
తెలిపారు

మరియమ్మ హత్య కేసులో భర్త అరెస్టు

తోటవారిపాలెంకు చెందిన మరియ
మ్మను హత్య చేసి కుందేరులో పడేసిన
కేసులో ఆమె భర్త ఫ్రాన్సిస్‌ను పోలీసులు
అరెస్టు చేశారు.

ఖమ్మంజిల్లా లిఫ్టులు అక్రమంగా పంపిణీ చేయలేదు

బూర్గంపాడ్, ఏప్రిల్ 22 (నవ
వార్త) : కివ్వాక గ్రామంలో డి.ఆర్.డి ఎ.
కిందఎస్.పి.లకుబుణాలుమంజూరయ్యి
చాలా కాలమైనా ఇంతవరకు బ్యాంకు
అధికార్లు వాటిని పంపిణీ చేయలేదని
కుక్కునూరు గ్రామ సర్పంచ్ శ్రీ
ఎ.సుబ్బిరెడ్డి కుక్కునూరు మండల
ప్రజా పరిషత్ సమావేశంలో తెలిపారు
బుణాల లబ్ధిదారులు తమ వాటా
పెట్టుబడి కట్టకపోవడం వల్ల బుణాలను
పంపిణీ చేయలేదని, రెండు రోజుల
క్రితం లబ్ధి దారులు తమ వాటా
పెట్టుబడి కట్టారని, వెంటనే బుణాలు
పంపిణీ చేస్తామని కుక్కునూరు కేంద్ర
సహకార బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు

మారారం గ్రామంలో లబ్ధిదారులు
వాటా పెట్టుబడి కట్ట సంవత్సరం
దాటినా రుణాలు మంజూరు చేయలేదు
కదా అని మారారం గ్రామ సర్పంచ్
ప్రశ్నించారు. గతంలో తీసుకున్న
రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో
వాటిని నిలిపేశారని ఆయన తెలిపారు.

పశువుల డాక్టరు లేకపోవడంతో
పశువులు వ్యాధులకు గురై చనిపోతు
న్నాయని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం
చేశారు

ఈ విషయం గురించి పై
అధికార్లకు తెలియచేసి వెంటనే తగిన
ఏర్పాట్లు చేస్తామని మండలార్యక్షుడు శ్రీ
కుచెర్లపాటి రామకృష్ణంరాజు హామీ
ఇచ్చారు.

1988-89 జీవనధార పథకం కింద
మండలంలో 12 బావులు మంజూర
అయ్యాయని, మరో 80 బావుల కోసం
పై అధికార్లకు దరఖాస్తులు పంపామని
మండల అభివృద్ధి అధికారి శ్రీ
అంజయ్య తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు తగిన
చర్యలు తీసుకొని ప్రత్యామ్నాయ
ఏర్పాట్లు చేస్తామని ఎమ్ డి ఓ,
మండలార్యక్షుడు సర్పంచ్‌లకు హామీ
ఇచ్చారు

పంటలు పండక బాధపడుతున్న
రైతులనుండి బ్యాంక్ అధికార్లు బాకీలు
చెల్లించమని వత్తిడి చేస్తున్నారని, దాన్ని
నివారించాలని శ్రీ సుందరరావు, కివ్వాక
గ్రామ సర్పంచ్ శ్రీ గోపయ్య విజ్ఞప్తి
చేశారు రైతులకు ఈ రుణాలు ఇచ్చి
15 సంవత్సరాలు దాటిందని,
తప్పనిసరిగా కట్టాలని ఎమ్ డి ఓ
తెలిపారు

సమావేశానికి మండల ప్రజాపరిషత్
అధ్యక్షుడు శ్రీ కె రామకృష్ణంరాజు
అధ్యక్షత వహించారు

కావలిలో మాజీలకు మద్దతెవరు ?

నెల్లూరు, ఏప్రిల్ 22 (నవవార్త):
బుగుదేశంమంత్రివర్గంనుండి గెంటబడి
పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, తమ
నపథ సభ్యత్వాలకు రాజీనామాలు
మే నెల 7వ తేదీ తిరుపతిలో,
బుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యా
న్నాయంగా నూతన ప్రాంతీయ పార్టీ
రంచనప్రాయంగా ప్రారంభించదలచు
న్న ఏడుగురు మాజీలు తమను ఈ
018 19 తేదీల్లో ఒంగోలు, చిత్తూరు,
లిశ్రీకాకుళం, గుంటూరు ప్రాంతాల నుండి
ను అభిమానులు, తమ కిష్టమైన కార్య
లు కలుసుకొని నూతన పార్టీ రూప
న పై తగు సూచనలు ఇచ్చినట్లు
ద్రాబాదు విలేకర్ల సమావేశంలో
న బహిరంగ ప్రకటన కావలి నియో
వర్గంలో కలకలం రేకెత్తిస్తుంది

గతంలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన
ల్లూరుజిల్లాలో"పసంతాలులు" అన్న
కతో వచ్చిన వార్తపై తీవ్రంగా ప్రతి
ందించి,అధిష్టానవర్గంలోతమపై అను
మానాలు రేగకుండాఉండవల్సిన గుప్పిం
స్థానిక దేశం నాయకులే ఇప్పుడు శ్రీ
ంతను సందర్శించి తగు సలహాలు,
సు సహకారాలు హామీని అందించి
నట్లారని అధిష్టాన వర్గాలు భావిస్తు
న్నాయి.

గతంలో శ్రీ వసంత నాగేశ్వరరావు
న్న సభ్యుడుగా వున్నప్పుడు, పౌరా
లియు వ్యవసాయ శాఖ మంత్రిగా
న్నప్పుడే ఆయన కావలి నియోజక
వర్గంలోని ఒక వర్గానికి చేసిన సేవ

పల్లెగీతసహకారసంఘాల పదవీ కాలం పొడిగింపు

వెంకటగిరి, ఏప్రిల్ 22 (నవవార్త) :
పల్లెగీత పనివారల సహకార సంఘాల
సామాన్య సిబ్బంది పదవీకాలాన్ని
మరొక ఆరునెలలకాలం పొడిగించినట్లు
పల్లెగీత సహకారసంఘాల రిజిస్ట్రారు,
నెల్లూరుజిల్లా ఎక్సైజు సూపరింటెండెంట్
తెలియచేశారు.

గతనెల 27 లో ఈ సంఘాలకు
పదవీకాలం ముగిసినప్పటికీ ఇంతవరకు
ఎన్నికలు జరుగలేదు.

ఋణాలు మంజూరైనా పంపిణీ చేయలేదు

బూర్గంపాడ్, ఏప్రిల్ 22 (నవ
వార్త) : కివ్వాక గ్రామంలో డి.ఆర్.డి ఎ.
కిందఎస్.పి.లకుఋణాలుమంజూరయ్యి
చాలా కాలమైనా ఇంతవరకు బ్యాంకు
అధికార్లు వాటిని పంపిణీ చేయలేదని
కుక్కునూరు గ్రామ సర్పంచ్ శ్రీ
ఎ.సుబ్బిరెడ్డి కుక్కునూరు మండల
ప్రజా పరిషత్ సమావేశంలో తెలిపారు
ఋణాల లబ్ధిదారులు తమ వాటా
పెట్టుబడి కట్టకపోవడం వల్ల ఋణాలను
పంపిణీ చేయలేదని, రెండు రోజుల
క్రితం లబ్ధి దారులు తమ వాటా
పెట్టుబడి కట్టారని, వెంటనే ఋణాలు
పంపిణీ చేస్తామని కుక్కునూరు కేంద్ర
సహకార బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు

మారారం గ్రామంలో లబ్ధిదారులు
వాటా పెట్టుబడి కట్ట సంవత్సరం
దాటినా రుణాలు మంజూరు చేయలేదు
కదా అని మారారం గ్రామ సర్పంచ్
ప్రశ్నించారు. గతంలో తీసుకున్న
రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో
వాటిని నిలిపేశారని ఆయన తెలిపారు.

పశువుల డాక్టరు లేకపోవడంతో
పశువులు వ్యాధులకు గురై చనిపోతు
న్నాయని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం
చేశారు

ఈ విషయం గురించి పై
అధికార్లకు తెలియచేసి వెంటనే తగిన
ఏర్పాట్లు చేస్తామని మండలార్యక్షుడు శ్రీ
కుచెర్లపాటి రామకృష్ణంరాజు హామీ
ఇచ్చారు.

1988-89 జీవనధార పథకం కింద
మండలంలో 12 బావులు మంజూర
అయ్యాయని, మరో 80 బావుల కోసం
పై అధికార్లకు దరఖాస్తులు పంపామని
మండల అభివృద్ధి అధికారి శ్రీ
అంజయ్య తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు తగిన
చర్యలు తీసుకొని ప్రత్యామ్నాయ
ఏర్పాట్లు చేస్తామని ఎమ్ డి ఓ,
మండలార్యక్షుడు సర్పంచ్‌లకు హామీ
ఇచ్చారు

పంటలు పండక బాధపడుతున్న
రైతులనుండి బ్యాంక్ అధికార్లు బాకీలు
చెల్లించమని వత్తిడి చేస్తున్నారని, దాన్ని
నివారించాలని శ్రీ సుందరరావు, కివ్వాక
గ్రామ సర్పంచ్ శ్రీ గోపయ్య విజ్ఞప్తి
చేశారు రైతులకు ఈ రుణాలు ఇచ్చి
15 సంవత్సరాలు దాటిందని,
తప్పనిసరిగా కట్టాలని ఎమ్ డి ఓ
తెలిపారు

సమావేశానికి మండల ప్రజాపరిషత్
అధ్యక్షుడు శ్రీ కె రామకృష్ణంరాజు
అధ్యక్షత వహించారు

వివాహితపై అత్యాచారం

వెంకటగిరి, ఏప్రిల్ 22 (నవ
వార్త): దగదర్తి మండలం పూతు-
గుంటపాలెం గ్రామంలో 30 సంవ-
త్సరాల వివాహితను షేక్ మస్తాన్
సాహెబ్ (35) మానభంగం ప్రయ-
త్నం చేయటానికి ప్రయత్నించాడు.
ఈ సంఘటన ఈ నెల 20న ఉద-
యం జరిగింది. దగదర్తి పోలీసులు
కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంధకారంలో భద్రాద్రి పట్టణం

భద్రాచలం, ఏప్రిల్ 22. (నవ-
వార్త) : భద్రాచలం పట్టణంలో తర-
చు విద్యుత్ అంతరాయం కలగటంతో
పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి
గురవుతున్నారు.

ఒక పక్క సరఫరా విద్యుత్
కాక పుర ప్రజలు బాధపడుతుంటే
మరొక పక్క దొంగల భయం కూడా
పెరిగింది.

ప్రతిపక్ష ర్యాలీలు రాజకీయగారడీ

తిరుపతి, ఏప్రిల్ 22 : థక్క-
ర్ కమీషన్ నివేదికలోని నోటీసులు,
వివిధ వ్యక్తులను ప్రశ్నించిన వివరాల
పత్రాలను పార్లమెంటులో ఉంచడమ-
నేది చాలా చెడు సాంప్రదాయమని
కేంద్ర మానవ వనరుల శాఖమంత్రి
శ్రీ పి. శివశంకర్ నేడు సృష్టీక-
రించారు.

ఇక్కడ ఆయన విలేఖరులతో
మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీలు తల-
పెట్టిన ర్యాలీలు రాజకీయ గారడీ
అని ఆయన అభివర్ణిస్తూ ఈ
విషయాన్ని రాజకీయం చేయాలని
ప్రయత్నిస్తున్నారన్నారు.

థక్కర్ కమిషన్ సమర్పించిన
తాత్కాలిక తుది నివేదికలను కేంద్ర
ప్రభుత్వం సభలో ఉంచిందని,
అందులో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ
హత్య దర్యాప్తుకు సంబంధించిన విష-
యాలన్నీ ఉన్నాయని శ్రీ శివశంకర్
అన్నారు. సభలో ఉంచని నివేదికలోని
అంశాలు, ఇంటరాగేషన్ పత్రాలకు
సంబంధించి, పంపిన నోటీసులు,
ప్రశ్నలు మాత్రమేనన్నారు.

అత్యవసర పరిస్థితి అత్యాచారాల
విషయంలో దర్యాప్తు జరిపి షాకామిష-
న్‌కూడ, నోటీసులు, ఇతర ఇంటరా-
గేటరి పత్రాలను పార్లమెంటుముందు
ఉంచలేదని శ్రీ శివశంకర్ గుర్తు
చేశారు.

సినిమా రంజని చదవండి

స్టాల్స్ ముగింపు అమ్మకం నేడే ఆఖరి రోజు

15 విజయవాడ ఎగ్జిబిషన్

ఉచిత ప్రవేశం

(థీమ్ : నగరాభివృద్ధికి సంత మార్కెట్లు)

పురజనుల కోరికపై ముగింపు అమ్మకం 23 ఆదివారం ఆఖరి రోజు

ధన్యవాదములతో ఇదే మా ఆహ్వానం

స్టాల్ హోల్డర్స్



పై ఫోటోలోని వ్యక్తి శ్రీ వై. సుబ్రమణ్యం వర్మ, s/o శ్రీ వి. రామ్‌రాజు, వయస్సు 39 సం., ఎత్తు 5'6అం, లావుగాను, తెల్లగాను, నల్లటికళ్ళు, నల్లటి వుంగరాల జుట్టు కలిగి వుండి డోర్ నెం. 14-39, ముద్రపల్లి గ్రామం, రాజంపేట తాలూకా, పెనగలూరు మండలం, కడప జిల్లా (ఆంధ్రప్రదేశ్)నివాసియైనఇతనిపై COFEPOSA చట్టం 1974 లోని నిబంధనల క్రింద తమిళ నాడు ప్రభుత్వంచే డిటెన్షన్ ఉత్తర్వులు జారీయైవున్నాయి.

ఈ వ్యక్తి కనుపించడంలేదు.ఈ వ్యక్తిని ఎవరైనను కస్టమ్స్ కల

SIMHAGIRI CONSTRUCTION Co. (P.) Ltd.,
Plot No 55, Dasapalla Hills,
VISAKHAPATNAM - 3

JOB OPPORTUNITIES

1 Simhagiri Construction Co (P) Ltd
2 Simhagiri Finance & Investment Co. (P) Ltd
3 Simhagiri Advertising & Marketing (P) Ltd
4 Dhanvatri Hospitals (P) Ltd
5 Sea Lion Hotels (P) Ltd
6 S S K.M Memorial Trust

Jointly inviting applications for th following posts

Sl No	Name of the post	Qualifications	Initial Salary Rs +perks	Posts
1	Clerk cum Typist	Graduates having knowledge of typing Experienced candidates will be given preference	800/-	90
2	Engineers	B E /B tech in Civil Experienced Candidates will be given preference	1500/-	10
3	Accountants	Commerce Graduates Experienced Candidates will be given preference	800/-	10
4	Draughtsman Civil	L C E Experienced Candidates will be given preference	850/	5
5	Office Attenders/Messengers	Xth failed or passed candidates	500/-	25

1 Selected Candidates will get consolidated salary monthly during probationary period
2 After confirmation full salary will be paid and (a) Medical aid free, (b) Quarter fecility (c) Children education fecility
3 Printed applications can be had by sending reply ___ envelope to the "Director" M/s Simhagiri Construction Co (P) Ltd., Plot No 55 Daspalla Hills Visakhapatnam-3
4 *Candidates selection will be purely on merit basis* Selected Candidates may be posted any where in Andhra Pradesh All the applications will be computansed
5 Applications should reach to this office within 7 days from the date *of publication of this advertisement*

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

6/GNT-MCLA/1989 తేది : 30-3-1989

ఈ క్రింది పనికి డివిజనల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి, ద.మ రైల్వే విజయవాడ వారిచే సీలుచేసిన టెండర్లు 15-5-1989 తేదీ మ. 3 గంటల వరకు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	టెండరు నంబరు	పని పేరు	అంచనా విలువ	దరావత్తు సొమ్ము
1)	GMC/6/89	గుంటూరు-మాచర్ల మధ్య రైలు మార్గంపై మీటర్ గేజ్ నుండి బ్రాడ్‌గేజ్ వరకు మార్పుచేయుటకు స్టేషన్‌వద్ద ప్లాట్‌ఫారంలు మరియు యార్డు పని నిమిత్తము పరిచయపరిచే పనులు (ఒకటి మాత్రం)	3.16,850	రు.6000

ఈ క్రింది వివరాలు పనుల కనీదులను దాఖలుపర్చు సీనియర్ డివిజనల్ ఇంజినీర్ కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి, ద.మ, రైల్వే, విజయవాడ కార్యాలయం నుండి పొందిన దర్శిక పారమరందే టెండర్లదారులు పర్యవసాన.

1) స్వయంగా . రు. 30/-+రు. 2/- [యస్. టి. మరియు సర్‌చార్జి]రు 32/-

2) పోస్టుద్వారా రు 30/ +రు. 2/- (యస్.టి మరియు సర్‌చార్జి)+ రు 10/- (పోస్టేజి] = రు 42/-

పైన చెప్పిన మొత్తములను చీఫ్ క్యాషియర్, ద.మ.రైల్వే, సికింద్రాబాదు వారికి లేదా డివిజనల్ క్యాషియర్ (పే) ద.మ రైల్వే, విజయవాడ గుంతకల్లు లేదా హుబ్లీ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపై గల ఏదేని స్టేషన్ మాస్టరుగారి దెగ్గిరి ఆ మీద పైన చెప్పిన దరఖాస్తులకు ఆకర్షక పాటుపడు జారీ చేయవలసింగా కోరుతూ పంపు దరఖాస్తులకు ఆకర్షక పైన చెప్పిన కార్యాలయానికి పంపవలెను సీనియర్ డివిజనల్ ఇంజినీర్ వారి కార్యాలయములో ఒకవేళ బిగాచెల్లింపులు అంగీకరించబడకపోతే టెండరు దారు ఎదురీ చేయబడవు. టెండరు దారులు ఎదురు తిరిగి అభ్యంతరపడకూడదు.

గమనిక :- (i) సీనియర్ డివిజనల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి, ద.మ, రైల్వే, విజయవాడ వారి ఏర్పాటుపేక్షలలో టెండరుకు పాటు పడు వారిని నిర్ణయించని టెండరుదారుడు/కాంట్రాక్టరు తన టెండరుతోపాటు తన ఆర్థిక స్థోమత, టెండరుచేసిన పనికి సమర్థమైన సమాచార నిర్వహించడంలోతమకుఉనుభవము మరియుసాంకేతికపరిజ్ఞానము అందుబాటులో ఉన్నదని నిరూపించవలెను. లేని పక్షంలో టెండరు తిరస్కరించబడును తన టెండర్లు తిరస్కరించబడును.

2) పనుల కాంట్రాక్టులకు పరిగణించి దక్షిణ మధ్య రైల్వే వద్ద రూ.25,000/- ఒకేసారి తగ్గింపు శాశ్వత దరావత్తు సొమ్ము గల్గివున్న టెండరుదారు/కాంట్రాక్టరు టెండరు అమోదించు నిమిత్తం ఈ వివరాలను టెండరుతో పాటు అందజేయవలెను.

3) స్పెసిఫికేషన్‌లో నిర్ధారించిన 1. 9 మరియు 4 లకు తగిన విధంగా కంకర సమాలము టెండరు పత్రాలలో పాటు పరచని పక్షంలో పూర్తిగా తిరస్కరించబడును. సమాలము పెడల్సు మాత్రగల మూడు గాజు జాడీలలో అందజేయవలెను.

4) టెండర్లు పెట్టిన తేదీ మరియు సమయం దాటిన తర్వాత కంకరను పంపరించిన సమాన జాడీలు అంగీకరించబడవని టెండరు జాడీలు గమనించవలెను

5) పైన (3) పేరాలో తెలిపిన విధంగా సమాలము తప్పనిసరిగా దాఖలు పర్చాలని టెండరు దారులు గమనించవలెను. యితరత్రు మరియు పంపర్చాలలో టెండర్లు/అన్యథాదారు కోసం అందజేసి పర్చు సమాలాల తిరస్కరించబడును.

6) టెండరు దారులు/కాంట్రాక్టర్లు పిన్న పైన పేర్కొన్న (Moarum) సమాలాలను పూజా పెడల్సు మాత్రగల మూడు గాజుజాడీలో అడ్డు రకాల మొరం (moorum)ను తమ టెండరుతో పాటు అందజేయవలెను.

7) అలస్యంగా/దాఖలైన/పోస్టు ద్వారా అలస్యంగా అందిన టెండర్లు వెంటనే తిరస్కరించబడును.

టెండరు ఫారములు జారీచేయు ఆఖరు తేది :

పోస్టు ద్వారా . 8-5-1989

స్వయంగా : 12.5-89 సా. 5 గం ల వరకు

దరావత్తుసొమ్ము డిపాజిట్ చెల్లింపుకు ఆఖరుతేది . 12-5-89 సా. 2 గం టెండర్లదాఖలుపర్చుటకు ఆఖర్లు తేది 15-5-89 సా. 3 గం. టెండర్లు తెరచు తేది మరియు సమయం . 15.5.89 సా.3.30 గం

గమనిక 15-5-89 తేది ఒకవేళ సెలవు దినంగా ప్రకటించిన ఎడల టెండర్లు మర్నాటి పని రోజున తెరవబడును.

సీనియరు డివిజనల్ ఇంజనీరు కన్‌స్ట్రక్షన్
కృష్ణా బ్రిడ్జి, ద. మ రైల్వే విజయవాడ.

PUB 23/89-90

ప్రజాస్వామ్యంపై దాడి

ప్రజాస్వామ్యం ఖూనీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కర్నాటకలో రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించడాన్ని జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి. పి. సింగ్ ఖండిస్తూ, ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయుటమే అన్నారు

సంకుచిత, పక్షపాత ప్రయోజనాలకై రాజకీయ విలువలను గాలికి వదలివేశారని ఆయన కేంద్రాన్ని దుయ్యబట్టారు.

"మేము విశ్రమించేది లేదు. ఈ విషయాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళి, కాంగ్రెస్ కేంద్రంలోగల ఆ ప్రభుత్వానికి సరైన పాఠాన్ని చెపుతాము" అని శ్రీ వి. పి. సింగ్ ప్రకటించారు.

ఏ సమయంలోనైనా మెజారిటీ నిరూపించుకుందుకు ముఖ్యమంత్రి శ్రీ బొమ్మయ్ సిద్ధంగా ఉన్నప్పుడు అధికారం కోసం నీతిబాహ్యమైన చర్యను ఎంచుకోవడం అనేది చాలా వింతగా ఉందని ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరి, నిరంకుశ చర్యకు వ్యతిరేకంగా నిరసన విధానం విర్లయించుటకు ప్రతిపక్ష నాయకులు రేపు ఇక్కడ సమావేశమవుతున్నారని సి.పి.ఎమ్. పోలిట్‌బ్యూరో సభ్యుడు హర్‌కిషన్ సింగ్ సూర్జిత్ చెప్పారు.

బొమ్మయ్ మంత్రివర్గానికి మెజారిటీ ఉన్నా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం ప్రజల ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని ఆయన అన్నారు.

ఎన్నికైన కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని అస్థిరత్వం చేయుటకు పాలకపక్షాలు ఏమని చేయదావైనా పనుతాడదని తేటతెల్లమైందని శ్రీ సూర్జిత్ అన్నారు.

1984లో ఆంధ్రప్రదేశ్ అనుభవాన్నుంచి అయినా ఢిల్లీ పాలకులు ఏ విధమైన పాఠాన్ని నేర్చుకోలేదని కేంద్రం చర్య వల్ల విదితమవుతూందని తెలుగుదేశం నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర అన్నారు.

ఈదఫా కూడ కాంగ్రెస్, ప్రభుత్వం పశ్చాత్తాపపడవలసి వస్తుందని ఆయన అన్నారు.

కర్నాటక గవర్నర్ తన పిడ్డలకు మించి పక్షపాత ధోరణిలో వ్యవహరించి, అసెంబ్లీలో తన బలాన్ని రుజువు చేసుకుందుకు కూడా ముఖ్యమంత్రికి అవకాశాన్ని కలుగచేయలేదని సి.పి.ఐ. నాయకుడు శ్రీ హోమిదాజి అన్నారు.

కాంగ్రెస్, కేంద్రంలోని ఆ ,ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యను సి పి ఐ. ఖండిస్తున్నదని ఆయన అన్నారు.

ఇది అవాంఛనీయ, అప్రజాస్వామ్య చర్య అని లోక్‌సభలో తెలుగుదేశం నాయకుడు శ్రీ సి. మాధవరెడ్డి అన్నారు. శాసనసభలో తన మెజారిటీ నిరూపించుకుందుకు, శ్రీ బొమ్మయ్ మంత్రివర్గానికి ఒక అవకాశం ఇచ్చి వుండవలసిందన్నారు

ప్రతిపక్షం చూస్తూ కూర్చోదు. మేము తప్పనిసరిగా పోరాడతాం అని ఆయన అన్నారు

కర్నాటక మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరి నియంతృత్వాన్ని బహిర్గతం చేసుకుందని జనతాదళ్ సీనియర్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ప్రజాస్వామ్య విలువలు, సాంప్రదాయాలు కోరుకునేవారందరికీ ఇది బహిరంగ సవాల్ అని ఆయన అంటూ, ఈ సవాల్‌ను దృఢ చిత్తంతో ఎదుర్కొనాలని ఆయన ప్రతిపక్ష పార్టీలకు పిలుపు ఇచ్చారు.

ఈ చర్య ఆశ్చర్యాన్ని కలిగించిందని, అత్యవసర పరిస్థితి రోజుల్లోని ఒకరి నియంతృత్వ పాలనను స్ఫురణకు తెచ్చిందని జమ్ము, కాశ్మీర్ పాంథర్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ లీన్ సింగ్ చెప్పారు. పార్టీ మార్పిడి చట్టం దృష్ట్యా రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించడమేనని ఆయన అన్నారు.

దీనివల్ల దేశంలో పెద్ద ప్రతిస్పందన ఏర్పడుతుందని అస్సాం, ఆంధ్రప్రదేశ్ తరువాతివారు కావచ్చునని ఆయన అన్నారు.

జనతా పార్టీ ఎమ్.ఎల్.ఎ.ం మద్దతుకై జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఇందూభాయ్ పటేల్‌తో మాట్లాడుటకు జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి. పి. సింగ్ నిరాకరించడమే బొమ్మయ్ ప్రభుత్వ పతనానికి కారణమని జనతాపార్టీ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి ఆరోపించారు.

దీనివల్ల జనతా పార్టీ, కాంగ్రెస్ కన్న పెద్ద శత్రువుగా జనతాదళ్ చూస్తున్నట్టు కనపడుతోందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యానికి మచ్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 : : కర్నాటక శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించటం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు తీవ్రంగా విమర్శించారు.

ఢిల్లీ నుంచి నేటి రాత్రి వరంగల్‌కి తిరిగి వచ్చిన శ్రీ యన్.టి.ఆర్. పత్రికాస్రతినిధులతో మాట్లాడుతూ, గవర్నర్ల వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శించారు.

"చాలా దురదృష్టకరం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో మాయని మచ్చ ఈ సంఘటన. మెజారిటి వుంది లేనిది నిర్ణయించేది 'శాసనసభ' వేదికేగాని, రాజభవన్ డ్రాయింగ్ రూములు, కిచెన్ రూములు కావు" అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

రాజభవన్‌లో పరేడ్ చేయించినప్పటికి గవర్నర్ ఇలా అప్రజాస్వామికంగా వ్యవహరించటం శోచనీయమని ఆయన చెప్పారు 27వ శాసనసభ సమావేశంలో బలాన్ని నిరూపించేందుకు శ్రీ బొమ్మయ్ సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికి తగిన అవకాశమివ్వకపోవటం అప్రజాస్వామిక ధోరణి అవుతుందని శ్రీ యన్ టి.ఆర్. వ్యాఖ్యానించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలను అస్థిరతపాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నీచమైన పద్ధతులలో గవర్నర్ వ్యవస్థ ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు.

కర్నాటకలో ఉత్పన్నమైన సంక్షోభం కూర్చి నేషనల్ ఫ్రంట్ సమావేశం చర్చించి ఒక తీర్మానం చేసిందనీ, అక్కడ ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవడానికి అభ్యర్థిస్తూ, 'ఊటి'లో ఉన్న రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు టెలెక్స్ సందేశమిచ్చామని శ్రీ యన్.టి.ఆర్. వివరించారు.

కర్నాటక సమస్యను నేషనల్ ఫ్రంట్ చేపట్టే ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఈ విషయాన్ని గూర్చి తామిదివరకే ఒక నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు

మే 7న ఫ్రంట్ సమావేశం

ఇంకో ప్రశ్నకు సమాధానం చెబుతూ తె.దే. పార్టీ అభిప్రాయాలను కూడా ఫ్రంటు పరిశీలిస్తున్నదనీ మే 7వ తేదీన ఢిల్లీలో తిరిగి ఫ్రంటు సమావేశం జరుగుతుందనీ, ఈ సమావేశంలోనే 'మేనిఫెస్టో' రూపకల్పన పూర్తవుతుందని ఆయన అన్నారు.

సింగ్ కాలపరిమితి పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 22 : డిసెంబర్ 26 '88న విజయవాడలో జరిగిన శాసన సభ్యుడు శ్రీ వి. ఎం. రంగా హత్యకు దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు నిమిత్తము వేసిన ఏకసభ్య కమిషన్ శ్రీ కె. బి ఎస్. సింగ్ కాలపరిమితిని ఏప్రియల్ 23 నుంచి మరో ఆరుమాసాలు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది.

ఇద్దరు తీవ్రవాదుల మృతి

నిజామాబాద్, ఏప్రిల్ 22 · బన్సవాడ పోలీస్ సరుహద్దుల్లోని నాగేపల్లి హన్మాజీపేట గ్రామాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన ఇద్దరు తీవ్రవాదులు చనిపోయారు.

పోలీస్‌బృందం గస్తీ తిరుగుతుండగా రాడికల్స్ వారిపై దాడి చేశారు. దానితో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు తీవ్రవాదులు మరణించారు.

లాకప్ మృతిపై విచారణ

ఏలూరు, ఏప్రిల్ 22 : గత ఏడాది ఆగస్టు 27వ స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లాకప్‌లో చాట్రగడ్డ సాంబయ్య మృతి చెందిన సందర్భంగా విచారణ జరుపుతున్న జస్టిస్ శ్రీ పి. రామారావు ఎదుట ప్రభుత్వ డాక్టర్లు సాక్ష్యం చెప్పారు.

ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రి డాక్టరు పి. అంజయ్య పోస్టు మార్టమ్ నివేదికను వివరిస్తూ, ఆగస్టు 28వ ఉదయం 9-30 గంటలకు తాను, డాక్టరు వీరభద్రరావు కలసి సాంబయ్య శవాన్ని పరీక్ష చేశారన్నారు శవం నాలుక బయటకు వచ్చింది కళ్ళు సగం తెరిచి వున్నాయని చెప్పారు దానినిబట్టి సాంబయ్య ఊపిరి ఆడక మృతి చెందారని చెప్పారు. గుండెలో రక్తం నల్లగా గడ్డకట్టి ఉంది. శరీరంపై ఎలాంటి దెబ్బలు లేవు. మెడపైన నల్లటి చార మాత్రం వున్నది. థైరాయిడ్ గ్రంథి మామూలుగా ఉంది. మిగిలిన భాగాలు సాధారణంగా వున్నాయి. కడుపులో ఎటువంటి పదార్థాలు లేవని డాక్టరు అంజయ్య వివరించారు మరో డాక్టరుగారి సాక్ష్యం అనవసరమని జడ్జి భావించారు. మరో పంచాయతీదారుడు శ్రీ మానేపల్లి నరసింహ గుప్తా సాక్ష్యం తీసుకున్నారు

'ఈ కేసులో పోలీసులకు వ్యతిరేకంగా వాదిస్తే జాగ్రత్త' అంటూ జనతాదళ్ నాయకుడు శ్రీ మోచర్ల క్రిష్ణారావుకు వచ్చిన బెదిరింపు లేఖపై దర్యాప్తు చేయవలసిందిగా ఏలూరు డి.ఎస్.పి.ని ఆదేశించగలమని జస్టిస్ శ్రీ పి. రామారావు చెప్పారు

అబద్ధపు సాక్ష్యం చెప్పినందుకు ఎందుకు ప్రాసిక్యూషన్ చేయరాదో సెంట్రీ సత్తిరెడ్డి నాగిరెడ్డిని లిఖితపు సంజాయిషీని జస్టిస్ కోరారు

వంద ఉర్దూ పాఠశాలలు

రాజమండ్రి, ఏప్రిల్ 22 గత 3 సంవత్సరాలలో సుమారు నాలుగుకోట్ల రూపాయలు అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్రంలో ఉర్దూ మాట్లాడే ముస్లిమ్‌లు 45 లక్షలమంది ఉన్నారని వారి భాషా హక్కులను కాపాడటానికి, ఉర్దూభాష వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మైనారిటీ సంస్థ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అహమ్మద్ షరీఫ్ చెప్పారు

స్థానిక మైనారిటీల సమావేశం శ్రీ బుచ్చయ్యచౌదరి అధ్యక్షతన జరిగింది.

ఇప్పటికే రాష్ట్రంలో 3 ఉర్దూ ఆశ్రమ పాఠశాలలు నెలకొల్ప బడ్డాయని, రాష్ట్రంలో 100 ఉర్దూ పాఠశాలలు ప్రారంభించటానికి 1000 మంది ఉపాధ్యాయులను నియమించటానికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ షరీఫ్ చెప్పారు.

రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు

రాష్ట్ర ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాజమండ్రి పట్టణానికి ఇప్పటికే రు 50 కోట్లు గ్రాంట్లు తెచ్చినా పురపాలకసంఘం పట్టణాభివృద్ధికి కృషి చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో 9 లక్షల పక్కా గృహాలు నిర్మించగా అందులో 50 శాతం హరిజనులకు కేటాయించడం జరిగిందని చెప్పారు.

మైనార్టీవర్గాలకు చెందిన 55 మందికి మంత్రి శ్రీ తోట సుబ్బారావు రు. 2 10 లక్షలు రుణాలు అందజేశారు.

జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ బాలయోగి, ఎం ఎల్ ఎలు శ్రీ చిక్కాల రామచంద్రరావు, శ్రీ వడ్డి వీరభద్రరావు, తెలుగుదేశం నాయకుడు శ్రీ వల్ల సూర్యనారాయణ మాట్లాడారు

తొలుత పూర్ణచంద్రరావు స్వాగతం చెప్పగా మట్లాలి కృష్ణారావు వందన సమర్పణ చేశారు (వి)

ఇందిర కేసుపై 51 మంది సాక్షులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 · ఇందిరాగాంధీ హత్యకేసులో ఏప్రిల్ ఏడవ తేదీన ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన రెండవ నేరారోపణ పత్రానికి సంబంధించి నేడు 311 మంది సాక్షుల పూర్తి జాబితాకాకుండా 51 మంది సాక్షుల జాబితాను సమర్పించారు.

సాక్షులందరి పూర్తి జాబితా వారి వాగ్మూలాలను ఏప్రిల్ 27 వ తేదీలోగా సమర్పించవలసిందిగా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్ ఎల్. ఖన్నా దర్యాప్తు బృందాన్ని ఆదేశించారు.

ఆ జాబితాలో ఉన్న ప్రముఖుల్లో, ఐ.పి ఎస్. విభాగపు కేంద్ర హోమ్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి.ఎల్ బషాల్, భోపాల్ సోఫియా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ కల్నల్ బషీర్‌అలి, న్యూఢిల్లీలోని కేంద్ర పారిశ్రామిక భద్రతాదళ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఎ ఎస్ కతూరియా, బొంబాయి మున్సిపల్ కైన్సిలర్ శ్రీ సోహన్‌సింగ్‌కొహ్లి ఉన్నారు. వీరుగాక ఆ జాబితాలో 'సండే అబ్జర్వర్' బొంబాయి విలేఖరి కుమారి జ్యోతివున్‌వని, భోపాల్ ఆంగ్ల దినపత్రిక 'హితవాద్' చీఫ్ ఎడిటర్ శ్రీ ఎన్ రాజన్, ఢిల్లీ నుంచి ప్రచురితమయే 'స్పోక్స్‌మన్' ఆంగ్ల వారపత్రిక సంపాదకుడు శ్రీ చరణ్‌జిత్‌సింగ్ ఉన్నారు.

వేరవరికోదవశాఖ తమ నేరారోపణ పత్రంలో పేర్కొన్న నలుగురిలోను ఒకరైన బొంబాయి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దలీప్‌సింగ్‌కు శ్రీ చరణ్‌జిత్‌సింగ్ బంధువు.

ఆపరేషన్ బ్లూస్టార్ తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీ హత్యకు సంబంధించిన కుట్రతోను, దేశాన్ని అస్థిరపరచటంలోను భాగస్వాములైన ఖలిస్తాన్ ఏమోచన సంస్థ జనరల్‌నని చెప్పుకునే ప్రముఖ ఉగ్రవాది, అతిందర్‌పాల్‌సింగ్, ఏకీకృత అకాలీదళ్ అధినేత మాజీ ఐ.పి.ఎస్. అధికారి, సిమ్రన్‌జిత్‌సింగ్‌మాన్, బొంబాయికి చెందిన ఇద్దరు లెక్చరర్లు జగ్‌మోహన్‌సింగ్‌టోని, దలీప్‌సింగ్ లను నేరారోపణ పత్రంలో దోషులుగా ప్రత్యేక దర్యాప్తుబృందం పేర్కొంది.

11 మంది పోలీసులు, భోపాల్ కళాశాలకు చెందిన ముగ్గురు లెక్చరర్లు, చండీగఢ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆఫీస్‌కు చెందిన రహస్య సహాయకుడు ఉన్నారు.

ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్.పి. మినోచ జాబితాను సమర్పించారు.

అసంపూర్తి జాబితా సమర్పించినందుకు ముద్దాయిలైన టోని, దలీప్‌సింగ్‌ల న్యాయవాది శ్రీ ఎమ్.ఎస్ బూటాలియా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తంచేస్తూ, నేర దర్యాప్తు బృందం కాలాన్ని, అతి ముఖ్యమైన పత్రాలను సమర్పించుటలో ఆలస్యం చేస్తున్నదని, తద్వారా ముద్దాయిల బెయిల్ అభ్యర్థనలు పరిశీలనకు రాకుండా అడ్డుపడుతోందని అన్నారు

ఆలస్యధోరణి ఎత్తుగడలు అనుసరించటంద్వారా దర్యాప్తు బృందం తన ముద్దాయిల స్వేచ్ఛను హరిస్తుందని ఆయన ఆరోపించారు

హంతకులను అరెస్టు చేయాలి

మండపేట, ఏప్రిల్ 22 (నవవార్త) : మండపేటకు సమీపంలో గల నేలటూరు గ్రామంలో ఈ నెల 10న చింతపల్లి వీరన్నపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి గాయపరచగా కాకినాడ ఆసుపత్రిలో మరణించాడు తన భర్త వీరన్నను గెద్దాడ దుర్గా రావు సత్యనారాయణ, సూర్య నారాయణ అనే ముగ్గురు అన్నదమ్ములు కర్రలతో కొట్టి చంపారని పోలీసులు కేవలం గెద్దాడ దుర్గా రావును మాత్రమే అరెస్టు చేసి సత్యనారాయణ, సూర్యనారాయణులను అరెస్టు చేయలేదని వీరన్న భార్య సత్తెమ్మ ఆరోపించారు ప్రత్యక్ష సాక్షులు ఉన్నప్పటికి వారిని అరెస్టు చేయకపోవటం చాలా శోచనీయ మన్నారు

జోగ హత్యలో మరొక నిందితుని అరెస్ట్

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 22 . (నవవార్త) నగరంలో సంచలనం కలిగించిన సర్దార్ జోగసింగ్ హత్య కేసులో మరో నిందితుడు దీపేంద్ర సింగ్ సాదు అలియాస్ బాబిని నగర నేరపరిశోధక విభాగం పోలీసులు గురువారం సాయంత్రం అరెస్ట్ చేశారు

పోలీసుల కథనం ప్రకారం గురువారం మధ్యాహ్నం దీపేందర్ సింగ్ ఇందిరా పార్కు వద్ద అనుమానాస్పద పరిస్థితిలో తిరుగుతున్నప్పుడు డ్యూటీలో ఉన్న సబిన్‌స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ నిందితుడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా తనపేరు దీపేందర్ సింగ్ అలియాస్‌బాబిఅని తెలిపినట్లు పోలీసులు అన్నారు

దీపేందర్ సింగ్ బీదర్ జిల్లాలోని బాల్కి రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం బి ఇ సివిల్ చదువుతున్నట్లు రుజువైంది

జోగాసింగ్ హత్యానంతరం నిందితులను పోలీసులు వెంటాడగా మహేందర్ సింగ్ అనే అతను రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంగతి విదితమే అయితే అతన్ని గురుమేర్‌సింగ్ పోలీసులు గుర్తించారు

జోగాసింగ్ హత్యకు ఉపయోగించిన ఆయుధాలను రాంసింగ్ అలియాస్ జితేందర్ సింగ్ కు చెందిన కంపెనీ నుంచి తెచ్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది

జోగాసింగ్ హత్యకు సంబంధించి ఇప్పిన్ సింగ్, దిల్‌బాగ్ సింగ్, బాబా విస్పాన్ సింగ్, దీపేందర్ సింగ్ మహేంద్ర సింగ్, రాజేందర్ సింగ్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు ఇందులో ఇప్పటివరకు బాబా విషాన్ సింగ్ రాజేందర్ సింగ్, దీపేందర్ సింగ్ అనే ముగ్గురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు మహేంద్ర సింగ్ నిషాన్ సింగ్,, దిల్‌బార్ సింగ్ లను మాత్రం పోలీసులు అరెస్టు చేయవలసి ఉంది

దీపేందర్ సింగ్ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ లో ఉండేవాడని అప్పుడప్పుడు నాందేడ్ గురుద్వారాను సందర్శించేవాడని, దర్యాప్తులో వెల్లడయింది అతడు నాందేడ్ గురుద్వారా సందర్శించే సమయంలో బాబా విషాన్‌సింగ్‌తో పరిచయం ఏర్పడిందని ఆదేవిధంగా 1988 జూలైలో మహేందర్ సింగ్‌తో కూడా పరిచయం ఏర్పడిందని దీపేందర్ సింగ్ పోలీసులకు తెలిపారు

అదేవిధంగా ఖలిస్థాన్ కమాండో ఫోర్స్‌లో క్రియాశీల కార్యకర్తగా పని చేస్తున్న సత్వర్‌సింగ్ అలియాస్ సత్తాతో పరిచయం ఏర్పడిందని సత్తార్ జెస్సీ అనే భార్య ఇద్దరు కమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడని తెలిసింది

పాటియా జిల్లాకు చెందిన ఇతను హర్యానా పంజాబ్ ప్రాంతాల్లో టెర్రరిస్టు కార్యకలాపాల్లో పాల్గొని అనేక హత్యలతో సంబంధాలు ఉన్నాయని తెలిసింది హత్యా నేరాలతో సంబంధం ఉందని పోలీసుల నుండి తప్పించుకొనేందుకు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లుతుంటాడని పోలీసులు తెలిపారు

ఇలాంటి పరిస్థితులలో సత్తార్‌తో బాగా దగ్గరి సంబంధాలు పెట్టుకొన్న దీపేంద్రసింగ్ సత్తా భార్య జెస్సీ వద్దకు సోదరి భావంతో వస్తూపోతుంటాడని రుజువయింది నిందితుడు సికింద్రాబాద్ సిక్కు గురుద్వారాలో తల దాచుకున్నాడని నేరవిచారణలో రుజువైంది

ఈ హత్యకు సంబంధించి ఇంకా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుందని కేసు దర్యాప్తు చేస్తున్న నగర నేరపరిశోధకవిభాగంపోలీసులు తెలిపారు

పోడూరులో సబ్‌స్టేషన్‌కు రు.12 లక్షలు మంజూరు

పాలకొల్లు, ఏప్రిల్ 22 (నవవార్త) : మండల కేంద్రమైన పోడూరులో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణం రు 12 లక్షలు మంజూరు అయిన దీని మండలాధ్యక్షుడు శ్రీ కొల్లా రామారావు తెలియజేశారు

ఈసబ్‌స్టేషన్‌వల్ల విద్యుత్ ఒల్టేజి మెరుగుకాగలదని, విద్యుత్ అంతరాయం తొలగించబడునని, అదనంగా 390 వ్యవసాయచోర్లుకు కొత్తకనక్షన్లు ఇచ్చుటకు వీలుకలుగునని ఆయన చెప్పారు

ఆచంట కొడమంచిలి మార్టేరు, పోడూరు, ఆలమూరు, వెలమూరు, భట్లమగ్గులూరు, నెగ్గిపూడి, వెలగలేరు, సత్యవరం మునిమంచిలిపాడు, పండితవల్లూరు, కవిటం, పి పోలవరం, కె చిక్కాల్రి, వేడంగి,జన్నూరు, మట్టపర్రు, జగన్నాధపురం గ్రామాలకు ఈ సబ్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని చెప్పారు

కొబ్బరికాయల వ్యాపారుల సంఘం

స్థానిక కొబ్బరికాయల వ్యాపారుల సంఘ అధ్యక్షుడు శ్రీ జయమల్

ఒరులేయవి యొనరించిన నుతవర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

ప్రజాస్వామ్య వధ

1984 ఆగస్టుకీ, 1989 ఏప్రిల్‌కీ ఏమాత్రం తేడా కనుపించడంలేదు. రాజ్‌భవన్‌లను ప్రజాస్వామ్య వధకు ఉపయోగపడే వధ్యశాలలుగానూ, గవర్నర్లను తలారులుగానూ వినియోగించుకొనే నిరంకుశ ధోరణిని కేంద్రంలోని కాంగ్రెస్ పాలకులు అణుమాత్రం కూడా వదిలిపెట్టలేదని శుక్రవారం నాడు పొద్దు వాలిపోయిన తర్వాత కర్నాటకలో ప్రజాస్వామిక ప్రభుత్వానికి ఉరి బిగించిన తీరు స్పష్టం చేస్తున్నది

గవర్నర్లు తమకున్న విచక్షణాధికారాన్ని ఉపయోగించే పేరిట ప్రజాస్వామిక నీతి నియమాలను ఎంతగా కాలరాయగలరో కర్నాటకలో మరోసారి రుజువయింది శ్రీ ఎన్ ఆర్ బొమ్మయ్ ప్రభుత్వం శాసనసభలో సంఖ్యాధిక్యతను కోల్పోయి, మైనారిటీకి దిగజారి పోయిందని గవర్నరు ఒక అభిప్రాయానికి రావటం, ఆ ప్రకారం ఆయన అసెంబ్లీ రద్దుకు, రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేయటం, దానిని రాష్ట్రపతి హటాహటాన ఆమోదించి కర్నాటకలో కేంద్ర పాలనను విధించటం వెంట వెంటనే జరిగిపోయాయి.

అధికార జనతాదళ్‌కు చెందిన 19 మంది శాసనసభ్యులు తాము శ్రీ ఎన్. ఆర్. బొమ్మయ్‌కి మద్దతు ఉపసంహరించుకొంటున్నామని పేర్కొంటూ గవర్నర్‌కు ఉత్తరాలు రాసిన దరిమిలా ఆ ఉత్తరాలను విశ్వసించి గవర్నర్ ఈ చర్యకు పాల్పడ్డారు. గవర్నర్‌కు ఆ విచక్షణాధికారం ఉంది కాబట్టి ఆయనను ఎవరూ నవాలు చేయజాలరు

కాని ప్రజాస్వామిక నియమాల కొలబద్దతోకొలిచి గవర్నర్ చర్య తప్పా, ఒప్పా అని నిర్ధారణ చేసే స్వేచ్ఛ ప్రజలకు ఉన్నది. గవర్నర్లు తమకు ఆ పదవి కట్టబెట్టిన ఢిల్లీ పాలకులకు దాసానుదాసులుగా వ్యవహరించే ఉత్పాపాంలో ప్రజాస్వామిక సత్సంప్రదాయాలకు, నీతి నియమాలకు తిలోదకాలిస్తున్నారని, కేంద్రంలోని పాలకుల రాజకీయ పబ్బాలు గడిపే ఏజెంట్లుగా రాష్ట్రాలలోని "ప్రతిపక్ష ప్రభుత్వాల"ను కూలదోసే రాజ్యాంగబద్ధమైన తలారులుగా వ్యవహరిస్తున్నారని నమ్మడానికి ఆస్కారమిచ్చే పరిణామాలు ఇటీవలి సంవత్సరాలలో అనేకం జరిగాయి 1984లో ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ ఎన్ టి రామారావు ప్రభుత్వాన్ని కూలదోసిన తీరుగానీ, జమ్ము కాశ్మీర్‌లో శ్రీ ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని పతనం చేసిన వైనం గానీ, ఇటీవలి కాలంలోరెండు ఈశాన్య రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించిన తీరుగానీ గవర్నర్లను కేంద్రంలోని పాలకుల జేబులో బొమ్మలుగా మాత్రమే రుజువు చేశాయి అందుచేత ఏ రాష్ట్రంలోనయినా అధికారంలో ఉన్న పార్టీ అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయిందన్న అనుమానం గవర్నర్‌కు కలిగినప్పుడు ఆ విషయాన్ని శాసనసభ వేదిక మీద రుజువు చేసుకొన్న తర్వాత గవర్నర్ ఆ ప్రభుత్వాన్ని కూలదోయడమో, కొనసాగనివ్వడమో చేయడం ధర్మమనే ఒక అభిప్రాయం నెలకొన్నది గతంలో అప్పటి రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకటగిరి నియమించిన గవర్నర్‌ల కమిటీ గాని, సర్కారియా కమిషన్ గాని ఇదే పద్ధతిని సూచించాయి అధికారపక్షం మెజారిటీలో ఉందో, మైనారిటీకి దిగజారిందో నిర్ధారించటానికి గవర్నర్ "అంతరాత్మ ప్రభోదాన్ని" పాటించడం మంచిది కాదని, అసెంబ్లీ వేదిక మీద బలాబల ప్రదర్శనకు అవకాశం ఇవ్వడం ఒక్కటే ధర్మమని ప్రజాస్వామ్య హితైషులందరూ భావిస్తున్నారు. అయితే కేంద్రంలోని కాంగ్రెస్ పాలకులు ఈ సత్సంప్రదాయానికి ఊపిరి పోయదలచుకోలేదని కర్నాటకలో శ్రీ బొమ్మయ్ ప్రభుత్వాన్ని కూల్చివేసిన దారుణ ఉదంతం మరోసారి రుజువు చేసింది

శ్రీ బొమ్మయ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొంటున్నామని చెబుతూ లేఖలు రాసిన 19 మందినీ స్వయంగా రాజభవన్‌కు రప్పించి ఆ లేఖలు వారే రాసినవో కావో నిర్ధారించుకోవడం, ఆ లేఖలలోని అభిప్రాయానికి వారు కట్టుబడి ఉన్నారో లేదో తేల్చుకోవడం గవర్నర్ చేసివుండవలసిన కనీస కర్తవ్యం. గవర్నర్ శ్రీ వెండేకంటి వెంకటనుబయ్య ఇదికూడా చేయలేదు సరికదా, మనను మార్చుకొని మళ్లీ శ్రీ బొమ్మయ్‌కి మద్దతు ఇవ్వదలచుకొన్నామని అందులోని 12 మంది శాసనసభ్యులు రెండవసారి రాసిన లేఖలనైనా గవర్నర్ పరిగణనలోకి తీసుకొని ఉండవలసింది. అదీ చేయలేదు కొద్ది రోజుల క్రితం కర్నాటక పాలకపక్షం జనతా పార్టీ దుస్తులు విడిచి, జనతాదళ్ దుస్తులు ధరించినప్పుడు అందులోని లొసుగును వినియోగించుకొని శ్రీ బొమ్మయ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయకుండా ఉదాసీనత వహించినందుకు గవర్నర్ శ్రీ వెంకటనుబయ్యపై కర్నాటక కాంగ్రెస్ పెద్దలు కేంద్రానికి ఫిర్యాదు చేసిన సంగతి విదితమే

అప్పట్లో శ్రీ వెండేకంటి ఆ అపవాదుకు కలత చెంది ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి రాజీనామా సమర్పించారని కూడా అనుకోవటం జరిగింది ఇప్పుడు అందుకు పూర్తి విరుద్ధమైన వంధాలో ఆయన వ్యవహరించారు కేంద్రంలోని కాంగ్రెస్ పాలకుల కత్తికి కర్నాటక ప్రభుత్వాన్ని తానే స్వయంగా బలి ఇచ్చారు నాటి రామ్‌లాల్ తర్వాత మళ్లీ అంతటి ఘనకీర్తిని మూటగట్టుకొన్నారనే చెడ్డ పేరు తెచ్చుకొన్నారు.

ఏదిఏమైనప్పటికీ గవర్నరు శ్రీ వెండెకంటి వెంకటనుబయ్య గతంలో ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ రామ్‌లాల్ నడిచిన బాటనే ఎంచుకోకుండా అసెంబ్లీని సమావేశ పరిచి బలాబలాల పరీక్ష పెట్టి ఉంటే ఆయన అందరి ప్రశంసలను పొంది ఉండేవారు. ఒక మంచి ప్రజాస్వామిక సంప్రదాయాన్ని నెలకొల్పినవారుగా కీర్తి గడించి ఉండేవారు ఆయన అలనాటి రామ్‌లాల్‌ను తలదన్నారని అనిపించుకొనేలా వ్యవహరించడం శోచనీయం అనాడు శ్రీ రామ్‌లాల్ చర్యను నిరసించి ఆంధ్రప్రదేశ్ ప్రజలు దేశంలోని యావత్తు ప్రజాస్వామిక ప్రియులు శ్రీ ఎన్.టి రామారావును తిరిగి గద్దె ఎక్కించారు కేంద్రం దిగి వచ్చేటట్టు చేయగలిగారు మరి, ఇప్పుడు కర్నాటకలో ఏమి జరుగుతుందో ప్రజాస్వామ్య హితైషులు మరొక్కసారి ఈ నిరంకుశ ధోరణపై తిరుగుబాటు జండా ఎత్తి విజయం సాధించుకోగలుగుతారో లేదో వేచిచూడాలి.

మూడోపార్టీ మనుగడ సాధ్యమేనా?

తెలుగుదేశంపార్టీకి, శాసనసభ, సభ్యత్వానికి రాజీనామాచేసిన నలుగురు మాజీ మంత్రులు త్వరలో కొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించబోతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మాజీల ఈ ప్రయత్నం సాహసమే కాదు ఏటికి ఎదురీత అనికూడా అనుకోవచ్చు

ఎందుకంటే రాష్ట్రంలో ఇప్పటివరకు మూడవ పార్టీ ఏదీ నిలదొక్కుకున్న సూచనలు లేవు అసలు మూడవ పార్టీ సంగతి అలా ఉంచితే తెలుగుదేశం వచ్చేవరకు రెండవ పార్టీకి కూడా సరియైన పునాదులు లేవు. వివిధ పార్టీల కలయికతో కూడిన జనతాపార్టీ కేంద్రంలో రాజ్యమేలిన రోజుల్లో మాత్రం రాష్ట్రంలో జనతాపార్టీ తగిన సంఖ్యాబలంతో ప్రతిపక్షంగా ఉంది అయితే అంతకుముందేకాక, జనతాపార్టీ పతనం తర్వాత కూడా కనీసం సరియైన ప్రతిపక్షం లేకుండానే కాంగ్రెస్ అవిచ్ఛన్నంగా రాజ్యమేలింది.

ఈ కార్యం వల్లనే తెలుగుదేశంపార్టీ స్థాపించినపుడు అది అధికారంలోకి వస్తుందని ఎవరూ ఊహించలేదు ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఉన్న వ్యతిరేకతను శ్రీ రామారావు తన సినీ గ్లామరుతో సొమ్ముచేసుకొని 294 సీట్లకు పోటీ పెట్టడంద్వారా విజయం సాధించారు ఆ దెబ్బతోనే కాంగ్రెస్ ప్రతిపక్ష స్థానానికి దేకింది

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వివిధ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి కొన్ని ఉప ఎన్నికలలో కూడా గెలిచి, ధీమా పెంచుకున్న కాంగ్రెసేతర పార్టీలు 1983 లో కలిసికట్టుగా పోటీచేసి మట్టి కరిచాయి. జనతా, బి.జె.పి. లోక్‌దళ్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి కనీసం ప్రతిపక్ష స్థానానికి రాలేకపోయాయి తమ బలహీనతను గుర్తించిన కాంగ్రెసేతర ప్రతిపక్షాలు కాంగ్రెస్ వ్యతిరేకత పేరుతో 1985 ఎన్నికలనుంచి ఇప్పటి వరకు (సి.పి.ఐ. తప్ప) మిత్ర పక్షాలుగా కొనసాగుతున్నాయి 1984 లో తెలుగుదేశం పార్టిని చీల్చి శ్రీ రామారావును పదవీచ్యుతుని చేసి నెల రోజులు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ నాదెండ్ల భాస్కరరావు కూడా ప్రజాస్వామ్య తెలుగుదేశం పేరుతో ఒక పార్టీ పెట్టారు 1985 ఎన్నికలలో ఈ పార్టీ పేరుతో పోటీచేసిన వారందరు డిపాజిట్ కోల్పోయారు ఆయన సైతం పరాజయం పాలయ్యారు

రాష్ట్ర రాజకీయాలలో కాకలు తిరిన యోధుడుగా పేరుతెచ్చుకున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నేషనల్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించి చేసిన ప్రయోగానికి కూడా చేదు అనుభవమే మిగిలింది తెలుగుదేశం పార్టీతో పొత్తుపెట్టుకొని ఆ పార్టీ మద్దతుతో కరీంనగర్ నుంచి లోక్‌సభకు పోటీచేసిన ఆయన ఘోరంగా ఓడిపోయి పరువు పోగొట్టుకున్నారు తమ్మిని బమ్మిచేసినట్లు, బమ్మిని తిమ్మి చేసినట్లు మాట్లాడగల చాతుర్యం, తాను ఉన్న పార్టీని ఎంతగా పొగడగలరో, అవతల

హుస్సేన్ సాగరతీరం

పార్టీని అంతగా తెగడగల సామర్థ్యం ఉన్న శ్రీ శ్రీనివాసులు రెడ్డి పరిస్థితి కూడా ఇదే అయ్యింది

శ్రీ చంద్రబాబునాయుడును, బహిరంగంగా విమర్శించి తెలుగుదేశం పార్టీ నుంచి గెంటివేయించుకున్న ఆయన సుడిగాలిలా రాష్ట్రమంతటా తిరిగి రెండు నెలలపాటు సంచలనం సృష్టించారు గుక్కతిప్పకోకుండా శ్రీ రామారావుపై, ఆయన పనితీరుపై అవినీతి ఆరోపణల అస్త్రాలు సంధించారు శివయ్యసేన అనే పేరుతో మొదట సంస్థను స్థాపించి, తర్వాత పార్టీ పెట్టాలని ఆయన చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో తాను తీవ్రంగా దుయ్యబట్టిన మాతృసంస్థ కాంగ్రెసులోకే తిరిగి చోటుచూసుకొని ఆయన వెళ్లిపోయారు.

ఈ పరిస్థితులన్నిటి దృష్ట్యా మూడవ పార్టీ ఏర్పాటు అనేది అంత ఆశాజనకంగా ఉండదు అని చెప్పవచ్చు అయితే అంతమాత్రాన సరియైన పట్టుదలతో, ప్రజల నిజమైన అభ్యున్నతి లక్ష్యంగా పార్టీని నిర్మిస్తే కూడా ప్రజలు ఆదరించరని చెప్పలేము. అసలు కొత్త పార్టీలనేవి ప్రజలను ఉద్ధరించేందుకు అందుకు అనుగుణమైన ప్రణాళికల అమలు కోసంకాక, కేవలం వ్యక్తులమీద కోపంతో, రాజకీయ కక్ష తీర్చుకోవటమే లక్ష్యంగా ఆవిర్భవిస్తుండటంతో వాటికి పురిట్లోనే సంధికొడుతున్నది.

ఇప్పుడెంతగా సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, తాజాగా మాజీలైన శ్రీ కె జానారెడ్డి, శ్రీ కె ఇ కృష్ణమూర్తి, శ్రీ వనంత నాగేశ్వరరావు ఈ విమర్శనుంచి తప్పించుకోలేకపోతున్నారు మంత్రి పదవులు పోయిన తర్వాతనే శ్రీ రామారావు నియంత అనే విషయం, తెలుగుదేశం పార్టీలో ప్రజాస్వామ్యం లేదనే విషయం గుర్తుకొచ్చిందా అనే ప్రశ్నలను ఎదుర్కొంటున్నవారు అప్పుడుచెప్పలేకపోతే ఇప్పుడైన చెప్పకూడదా అని అడుగుతున్నారు ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణికి వ్యతిరేకంగా మంత్రివర్గ సమావేశంలో అసమ్మతి ప్రకటించినందుకే తమమీద కత్తి గట్టారని వారుచెబుతున్నారు. వారు అసమ్మతి ప్రకటించిన సంగతి నిజమే అయిఉండవచ్చు. కాని శ్రీ ముద్రగడ పద్మనాభంతోపాటే అసమ్మతి ప్రకటిస్తూ వారు మంత్రి పదవులకు శాసనసభ సభ్యత్వాలకు పార్టీకి రాజీనామా చేసిఉంటే వారి తిరుగుబాటు కథ మరింత సంచలనం కలిగించి ఉండేది.

అయితే అంత మాత్రాన ఆ ముగ్గురు మాజీల ప్రస్తుత తిరుగుబాటులో పూర్తిగా పస లేదని కూడా చెప్పలేము ప్రత్యేకించి శ్రీ జానారెడ్డి, శ్రీ ఇ కె కృష్ణమూర్తి పార్టీ పదవులను కూడా తిరస్కరించి బయటపడ్డారు శ్రీ నాదెండ్ల భాస్కరరావు శ్రీనివాసులరెడ్డి చేదు అనుభవాలను పూర్తిగా జీర్ణించుకున్నవారు తెలుగుదేశం పార్టీని ఢీకొనడం సాహసమనే అభిప్రాయంతోనే ఉన్నారు. అయితే శ్రీ భాస్కరరావు, శ్రీ శ్రీనివాసులరెడ్డి తిరుగుబాటుచేసిన నాటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు ఎంతో తేడా ఉందని బావిస్తున్నారు.

తెలంగాణాలోని కొన్ని జిల్లాలు, ఉత్తరాంధ్ర తప్ప రాష్ట్ర మంతటా శ్రీ రామారావు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని వారు అంచనా కడుతున్నారు. అందువల్ల తెలుగుదేశం వ్యతిరేక ఓట్లను, కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను ఆకట్టుకొని శ్రీ రామారావు పతనాన్ని తథ్యంచేస్తామనే ధీమాను ప్రకటిస్తున్నారు. అయితే మాజీ మంత్రులు ఇంకా ప్రజల్లోకి వెళ్ళలేదు ఇప్పటి వరకు రాజకీయశక్తుల పునరేకీకరణ కూడా జరగలేదు ప్రజల్లోకి వెళితే వారినేవిధంగా ఆదరిస్తారు? తెలుగుదేశం వ్యతిరేక ఓట్లు కాంగ్రెసును వరిస్తాయా లేదా మూడవ పార్టీకి లభిస్తాయా అనేది స్పష్టమైతే ఈ అంచనాలకు విలువ లభిస్తుంది

-కె. వేణుగోపాల్.

మంచిమాట

* బస్సు చక్ర బాలు కాళ్లను చక్కబరుచుకొని

-తెనాలి

స్త్రీనిస్త్రీయే ద్వేషిస్తుందిఎందుకు

జనఘోష (మార్చి 18) లో 'అనామిక' ఉత్తరంలో పహేతుకమైన ఆవేదన ధ్వనించిన ఆ ఆవేదన పెనమిజమ్ వైపు నడుపిస్తున్నది.నిన్నటి కంటే రేపలా అభివృద్ధికరమౌనేటి కంటె రేపూ అభివృద్ధికరమే. వేడుల్లో నిన్నటి అవశేషాలూ-రేపటి మొలకలు కలసి ఉంటాయి. అందుచేతనే వైరుధ్యాలు ! ఈ నేడు రేపుగా మారడంలో ఈ వైరుధ్యాలు పరిష్కరించబడి తిరిగి మళ్ళీ నేడు-ఇలాగన్నమాట మారేళ్ళ క్రిందటి మానవుడు నేటి సమాజ స్వరూపాన్ని ఊహించగలిగాడా... ఊహించే వారిని ఎంతగా అవహేళనా చేసి ఉంటాడు, ఆలోచించాలి. "స్త్రీకి స్త్రీయే శత్రువు కావచ్చు. ఎందుకలా అవుతుంది.? అది వ్యవస్థాలక్షణం కాదా! స్త్రీ గతి గోవు మండి క్షేత్రానికి-అందులో మండి కమాడిటి (సరకు)గా మారిందంటే అవన్నీ వ్యవస్థాలక్షణాలు ఆ వ్యవస్థ పోతె అదే పోతుంది . అదే సమయంలో మైనార్టీలో నున్నా సరే ప్లస్ పాయింట్లను ప్రోత్సాహకరంగా చెపుతూ మైనస్ పాయింట్లను ఉటంకించటమే ఆలోచించకలిగే వారు చేసేవని. పురుషుడు వ్యవస్థకు బానిస. అయితే స్త్రీ ఆ బానిసకు బానిస ! ఆ స్పృహ కలగడం కూడా ఒక అభివృద్ధి కర విషయమే. స్త్రీ తాను సాంఘిక భద్రత కోసం వివాహాన్ని ఆశ్రయించే పరిస్థితులున్నందువలన అదే సమయంలో పురుషుడు స్త్రీకోసం వివాహాన్ని ఆశ్రయించే పరిస్థితులున్నందువలన సమాజంలో స్త్రీకో నీతి, పురుషునికో నీతి ఉన్నందువలన..స్త్రీకి స్త్రీయే శత్రువు అవుతున్నది. సాంఘిక భద్రత అనే సమస్య పరిష్కారమైనపుడు స్త్రీకి స్త్రీయే శత్రువు కానక్కరలేదు.

అయినా స్త్రీకి స్త్రీయే శత్రువు అనడం సరికాదు. ఇది వర్గ సమాజం స్త్రీ-పురుషుడు పేద, ధనిక, బలహీనుడు, బలవంతుడు, పాలితులు పాలకులు. ఇవి వర్గాలు మొదటి వర్గాన్ని రెండవ వర్గం ఎప్పుడూ అణచి ఉంచుతుంటాయి . స్త్రీకి స్త్రీయే శత్రువు అనే స్థితి ఏ ఇద్దరి స్త్రీల మధ్యనైనా ఉందంటే వాళ్లకు మిగతా వర్గ లక్షణాలేవో ఉన్నాయన్నమాట. అందుచేత వాళ్ల శత్రుత్వం స్త్రీలు ప్రతి ఏటా వైభవంగా పెండ్లిండ్లు చేసే బదులు మాతృదేవతలైన మహిళలకు ఆదర్శ వివాహాలు జరిపించి వారి క్షేమం చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది

పి. గంగునాయుడు, బలగ, శ్రీకాకుళంజిల్లా.

జనఘోష

రాతిబొమ్మలబదులు పుత్తడిబొమ్మ పెళ్లిళ్లు

వరకట్నం ఇవ్వలేని మహిళలు జీవితాంతం కన్యలుగానే ఉంటున్నారు మహిళలకు ఆస్తి హక్కులిచ్చినా వరకట్న హత్యలు అధికం అవుచున్నవి కనిపించని దేవుని రాతి బొమ్మలకు, అయినందువలన కాదు, ఇప్పటి సూత్రం మిగతా అన్ని వర్గాలకు వర్తిస్తుంది పైపై లక్షణాలు పరిశీలిస్తే అయోమయంగానే ఉంటుంది "అనామిక" గారి ఉత్తరంలా డైలెక్టికల్ మెటీరియలిజమ్‌తో పరిశీలిస్తే అంతా విడిపోతుంది.

-మరో ఛార్లెస్, విజయవాడ

రజక స్త్రీ మానభంగం

గుడ్లవల్లేరు మండలం శేరీదగ్గుమిల్లి గ్రామంలో మొన్న మార్చి 25వ తేదిన శనివారం రాత్రి నిద్రిస్తున్న రజక స్త్రీని మానభంగం చేసారు ఈ విషయం బయటకు రాకుండా బాధితురాల్ని, ఆమె బంధువులని చంపుతామని, సర్వనాశనం చేస్తామని బెదిరించుచున్నారు నిస్సహాయ స్థితిలో జరిగిన దానికి సరిపెట్టుకోలేక, కాదని కామందుల కన్నెర్రకు గురై ప్రాణాలకు ముప్పు తెచ్చుకోను సాహసించలేక వారంతా రోదిస్తున్నారు

పత్రికల వారుగాని, నిజయితీగా కృషిచేయు మహిళా సంస్థలు లేక మరే యితర స్వచ్ఛంద సేవా సంస్థలుగాని ఆ గ్రామం సందర్శించి విషయ సేకరణ చేసి ఆమెకు తగిన న్యాయం చేకూర్చ ప్రార్థన

ఒక పాఠకుడు, బందరు

కుటుంబ సలహా కేంద్రాలు కావాలి

కేంద్ర ప్రభుత్వం కుటుంబ న్యాయ స్థానాలను నెలకొల్పాలని రాష్ట్రాలకు ఎన్నడో ఆదేశాలు పంపింది. కాని అట్టి కేంద్రాలు మన రాష్ట్రంలో ప్రారంభమయినట్లులేదు

నేడు సమాజంలో కుటుంబ వ్యవస్థ సంక్షోభించిపోతున్నది. అనేక కాపురాలు వివాహాలు, సంరక్షణకు లోనై విచ్ఛిన్నమవడమో, లేక కలతలకు నిలయమై కుటుంబాలనే నాశనం చేస్తున్నాయి. అవిద్య, అజ్ఞానం, మూఢ నమ్మకాలు యేలుతున్న మన దేశంలో భార్య, భర్త -చదువుకున్నా తరచు జీవితాన్ని తెలుసుకోలేనివారై నోటికి బలియై పోతున్నారు. వారు ఆశ్రయించిన వారి సలహాలు చెడుకే నడిపిస్తు మోసపడుతున్నారు

కనుక కుటుంబ సలహా కేంద్రాలను మునిసిపాలిటీ, మండల కార్యాలయం స్థాయి వరకూ నెలకొల్పి, నుశిక్షితులైన కౌన్సలర్స్ (మార్గదర్శకులు)ను ప్రభుత్వం నియమించాలని కోరుతున్నాను.

-గుత్తా మిధులాదేవి, పోతునూరు, (ఏలూరు తా)

వింత వైరుధ్యం!

కేంద్ర ప్రభుత్వం 18 ఏళ్ళకే ఓటు హక్కు ప్రకటించి, యువతకు అత్యంత ప్రాముఖ్యత నివ్వడం. ఎంతో హర్షణీయం. కాగా రాష్ట్రంలో విద్యా సంస్థలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు రాజకీయ పార్టీలకు వలెనే ఎంతో ఖర్చుతోను, అనేక గొడవలతోను జరపడం పరిపాటి. ఈ విద్యార్థి సంఘాల ఎన్నికలు విద్యా సంస్థలను భ్రష్టుపట్టిస్తున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీలాగే మిగిలిన యూనివర్శిటీలు కూడా విద్యార్థి సంఘాల ఎన్నికలకు స్వస్తి పలకడం మంచిది.

-పరస జగన్నాధరావు, పెద్దాపురం

జెనెటిక్స్ విజయాలు-సమస్యలు

కొత్త సాంకేతిక విజ్ఞానం ఆవిష్కరించినప్పుడు దానివల్ల తప్పనిసరిగా ప్రగతి జరుగుతుందని నమ్మేవారు కొందరుండగా, విచక్షణా రహితంగా శాస్త్ర విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే మానవ నైతిక విలువలు దెబ్బతింటాయని హెచ్చరించేవారు, మానవ జీవిత విధానానికి, ఆరోగ్యానికి హాని కలుగుతుందని వాదించే వారు మరికొందరుంటారు ఇటువంటి వివాదం ప్రస్తుతం జరుగుతున్న మానవ జెనెటిక్ ఇంజనీరింగ్ ప్రయోగాల విషయంలో తలెత్తడం చాలా సహజం. ఎందుకంటే ఈ ప్రయోగాల పర్యవసానంగా అనేక సంక్లిష్ట, నైతిక, రాజకీయ, సామాజిక సమస్యలు ఎదురవుతున్నాయి.

సూక్ష్మంగా చెప్పాలంటే జెనెటిక్ ఇంజనీరింగ్ అంటే జీవుల జన్యు రచనను కృతకంగా మార్పు చేసి, అవాంఛనీయ లక్షణాల స్థానంలో మనం కోరుకున్న లక్షణాలను చేర్చడం. ఈ అధునాతన సాంకేతిక విధానాలను ఉపయోగించి మొక్కలలోను, జంతువులలోను మనకు వుపయుక్తమైన కొత్త వంగాడాలను తయారు చేస్తున్నారు. అంతవరకు బాగానే వుంది. కాని ఇదే విధంగా మానవులలో కూడా చేయాలని జరుగుతున్న ప్రయోగాలు కొన్ని ముఖ్యమైనవి సమీక్షిద్దాం.

పార్కిన్‌సన్స్ వ్యాధి అనే అనువంశిక మానసిక వ్యాధి ఒకటి వుంది దీన్ని నయం చేయడం చాలా కష్టం. స్వీడిష్ శాస్త్రవేత్తలు రోగుల మెదడులో వేరే వ్యక్తి గర్భంలోని శిశువు మెదడు కణజాలాన్ని తీసి నాటారు ఫలితంగా నాటిన కణజాలం చుట్టూ వున్న రోగి మెదడు కణజాలం పునరుద్భవనం చెంది రోగ లక్షణాలు తగ్గాయి అదే విధంగా ఆల్ జైమర్ వంటి ఇతర మానసిక వ్యాధులకు కూడా చేయాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు ఇంకా అనేక రకాల వ్యాధులు నయం చేయడానికి ఈ సాంకేతిక విధానం ఉపయోగించవచ్చు అయితే గర్భస్థ శిశువు మెదడు కణజాలం ఎలా దొరుకుతుంది? గర్భస్రావం చేయించుకునే స్త్రీల అనుమతితో ఆ కణజాలం తీసుకోవచ్చు. అయితే అలా అనుమతించినందుకు ఆ స్త్రీకి ఏమైనా పారితోషికం ఇవ్వవచ్చా? కేవలం తోటి మానవుని బాధ తొలగించడానికి ముందుకు వచ్చే స్త్రీల వద్ద నుంచి మాత్రమే తీసుకోవాలా? దీన్ని వ్యాపారం క్రింద మార్చే ప్రమాదం వుంది కొంత మంది స్త్రీలు పారితోషికం కోసం ఆశించి గర్భస్రావానికి సిద్ధపడితే అది సమాజంలో ఎటువంటి పరిణామాలకు దారితీస్తుంది? ఇటువంటి ప్రశ్నలు మేధావులను బాధిస్తున్నాయి.

పైన చెప్పిన విధానాలు వస్తే కోరినశిశువును కనడం మరీ సులువవుతుంది కాని దీనివల్ల జనాభాలో ఆడ పిల్లలు కరువయ్యే పరిస్థితి రావచ్చు కాబట్టి సామాజిక శ్రేయస్సు దృష్ట్యా ఇటు వంటి విధానాలను అనుమతించకూడదని నిపుణులు భావిస్తున్నారు.

ఇక టెస్ట్ - ట్యూబ్ శిశువుల సంగతి తీసుకుందాం ఇందులో స్త్రీ గర్భంలోంచి సుమారు 6 స్త్రీ బీజకణాలు తీస్తారు వీటన్నిటినీ తండ్రి శుక్రంతో ఫలదీకరణ జరిపిస్తారు తరువాత తొలిదశలలో అసాధారణ కణవిభజనలు చూపే పిండాలను విసర్జించి, మిగిలిన వాటిని తిరిగి మాతృ గర్భంలో ప్రవేశపెడతారు ఇక ముందు కొన్ని మందులిచ్చి తల్లి ఎక్కువ స్త్రీ బీజకణాలను ఉత్పత్తి చేసేట్లు ప్రేరేపించి, వాటన్నింటినీ ఫలదీకరణ జరిపించి అలా తయారవుతున్న పిండాల జన్యు రచనను నిర్ణయించి, వాటిలో "మంచి" లక్షణాలున్న పిండాలనే తల్లి గర్భంలో చొప్పించవచ్చు కాని దీనివలనచాలా తీవ్రమైన పరిణామాలు సంభవించవచ్చు. జాతి విచక్షణ, వర్ణవిచక్షణ, ఇంకా అనేక రకాల పరిణామాలకు దారితీయవచ్చు. కనుక కొన్ని ప్రత్యేక వ్యాధులను నివారించడానికి మాత్రమే దీన్ని పరిమితం చేయవచ్చు

-డా. ఆర్.ఎల్.ఎన్. శాస్త్రి

ఏ పజలకు బంధూకులు?

"తేలు మంత్రం ఎర్కలేనోడుపాము పొక్కల ఏలుబెడితే ఏమయితది?" ఏమయితదో అందరికీ ఎరికే నక్సలైట్ల సంగతిల మన ముఖ్యమంత్రిరి రామారావు చేసే పనులు గుడుక గట్లనే అయితయనిఒట్టేసి సెపుతన్న ఉండీ ఉండీ రామారావుకు ఏన్నుంచి అత్తయో ఆలోచనలుగని మాదండి ఇసారాలత్తయ్ "ఆకుకు అందకుండ పోకకు పొందకుంట" అయినె సాన ఇసారాలు జేత్తడు "ఏసిందే గంతు దిగిందే ." అన్నట్టు ఎన్కా ముందు సూడకుండ అయినె నోట్లకు అచ్చింది పాపం ఎల్లగక్కుతడు అటెంక పట్టుకునుటానికి ఆకులుకూడా దొరకక పరేషాన్ పరేషానయితడు - నక్సలైట్లతోటి పైటింగ్ చేసేతందుకు ఊళ్లపొంటి ఎల్లయ్యకు, మల్లయ్యకు బందూకులిత్తనని అనుడుగూడా గిట్ల ఎనకాటముందు ఇసారంజెయ్యకుంటె, ఆసక, ఊసక, ఇడిసిపెట్టిన మాటే గిపెద్దమనిసే నిన్న మొన్నటి దనుక ఇంకోతీరుగ మాట్లాడిండు "బ్రదర్స్, గా జంగల్ల పొంటి, సెట్లు, పుట్టలు పట్టుకోని ఏం తిరుగుతరుగని నిన్నటు సెయ్యకుండబయిటికి రాండ్రి. గీల్లోళ్లి లొటారం ఎందుకు నేను మీ అసొంటోన్నేనాయె మల్ల మాట్లాకితే ఇష్టవం మీకంటె రొండాకులు ఎక్వ సదువుకున్న మారు మాట్లాడితే మీకన్న పెద్ద నక్సలైట్‌ను నేనేనాయె. రాండ్రి. రాండ్రి పచ్చంగీలు తొడుక్కొండ్రి ఎర్రంగీలుసింపిపారెయ్యిండ్రి మీకు భూముల్లిప్పిత్త, జాగాలిప్పిత్త, బేంకుల్ల అప్పులిప్పిత్త" అని ఆశపెట్టిండు. సీకటోళ్లు సిన్నోల్లా ఏంది సెప్పిందల్లా నమ్ముటానికి. "మారె కుదురది భయ్‌సాబ్! నువ్వో దిక్కు మావోళ్లను ఎన్‌కౌంటర్‌జేసి సంపిపారేత్తన్నవ్ పోలీసుల్ని దించి పల్లెలను పొర్కపోడుగొట్టిత్తన్నవ్ నిన్ను నమ్మి నానవోత్తె పుచ్చి బుర్రలైతయ్ గని మేం అరికీస్ బయటికిరాం నీకూ మాకూ రాంరాం" అన్నారు కాదూ పోదంటవ్ ఎన్‌కౌంటరలాపు మందిని పిట్టల్లెక్క సంపుడాపు ఊళ్లపొంటి పోలీసు దండలాపు. అగొగప్పుడు మాట్లాడు అవుతల నువ్వు ఇవుతల మేం కుర్సీపీటల మీద కూసోని కుల్లంఖుల్ల మాట్లాడుకుందాం" అన్నరు రామారావు నోట్లే బెల్లంగడ్డ పెట్టుకున్నట్టు ఉలకలే పలకలే మల్ల ఏమయిందో ఏందో గిట్ల ఊల్లపొంటి బందూకులు ఇస్తమని మొదలేసిండు "నలుగురో? అయిదుగురో ? నక్సలైట్లు రైఫోల్ల జబ్బలకేస్కోని మొత్తం పజను బెదిరిత్తండ్రు గానలుగురైదుగురిని ఊరోళ్లకు టుపాకులిచ్చి ఎంతల? సీలిమెల ఖతం చెయ్యచ్చు" నన్నరు ముక్యమంతిరి. "పజల్ల గింత పిరికితనమా?" అనికూడా అన్నడు నాకు తెల్వకడుగుతా నోటికెల్లి మాటెల్ల బయం సిన్నోళ

ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో సాల్గాంకర్, స్పోర్టింగ్ క్లబ్

కోయంబత్తూరు,ఏప్రిల్ 22: ఫెడరేషన్ ఫుట్‌బాల్ పోటీలలో ఫైనల్స్‌కు సాల్గాంకర్ క్లబ్ (గోవా) మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ (కలకత్తా)లు చేరుకున్నాయి.

స్థానిక నెహ్రూ స్టేడియంలో నిన్న జరిగిన సెమిఫైనల్స్‌లో సాల్గాంకర్ జట్టు 2-1 గోలలతో మోహన్ బాగన్‌ను ఓడించగా స్పోర్టింగ్ క్లబ్ 4-2 ప్రైజేకర్ స్కోరుతో సరిహద్దు భద్రతా దళం జట్టును దెబ్బతీసింది

ఫైనల్స్‌లో సాల్గాంకర్ క్లబ్ ప్రవేశించడం యిది మూడవ వర్యాయం. 1987 లో రన్నర్స్‌గా వచ్చింది. గత ఏడాది సరిహద్దు భద్రతా దళం జట్టును ఓడించి టైటిల్‌ను గెలుచుకున్నది కాగా మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ ఫైనల్స్‌లో ప్రవేశించటం యిది నాలుగవ వర్యాయం. 1983, 1984లలో టైటిల్‌ను గెలుచుకున్నది.

ఫైనల్స్‌లోకి మోహన్‌బాగన్ ప్రవేశించలేకపోవటం యిది రెండవ వర్యాయం. 1984లో కూడా మోహన్ బాగన్ ఫైనల్స్‌లోకి చేరలేకపోయింది.

నిన్న బి. ఎస్. ఎఫ్. మహమ్మద్ స్పోర్టింగ్ క్లబ్ జట్ల మధ్య పోటీ ఆసక్తికరంగానే ప్రారంభమైంది. ఆట ప్రారంభమైన ఐదవ నిమిషంలోనే బి.ఎస్. ఎఫ్. జట్టు గోలుచేసే అవకాశం లభించింది. స్పోర్టింగ్ జట్టు గోలుకీపర్ అవర్‌బోస్ తన స్థానంలో లేని సమయంలో దర్బారా సింగ్ బంతిని సరిగా తన్నలేకపోయారు. ఫలితంగా గోలు అవకాశాన్ని కోల్పోయారు. యిది జరిగిన వెంటనే స్పోర్టింగ్ క్లబ్ విజృంభించింది. బంతిని ప్రత్యర్థి ఆట స్థలంలోకి తీసుకువెళ్లింది. ఉత్తమ్ ముఖర్జీ అందించిన బంతిని హెడ్డర్‌ద్వారా గోలులోకి పంపించే అవకాశాన్ని చిబూజోర్ కొట్టిలో జారవిడిచారు.

ఆ విధంగా హుషారుగా ప్రారంభమైన ఆటలో ఆ తర్వాత నిస్తేజం ఆవరించింది. రెండు జట్లు కూడా గోలుచేసే ప్రయత్నాలు విరమించుకొని నిస్సారంగా ఆడారు. నిర్ణీత సమయంలో రెండు జట్లు గోలుచేయలేకపోయాయి. చివరికి ఎక్స్‌ట్రా టైమ్‌లో టైబ్రేకర్‌ను ఉపయోగించగా స్పోర్టింగ్ క్లబ్‌కు విజయం లభించింది. కాగా మరో పోటీలో ఆట ప్రారంభమండి కూడా సాల్గాంకర్ క్లబ్ ఆధిక్యతతోనే ఆడింది ఆట మొదటి భాగంలోనే సాల్గాంకర్ క్లబ్ గోలు చేసింది. కాగా ఆట చివరి నిమిషంలో మోహన్ బాగన్ స్కోరును సమం చేసింది. అదనపు సమయంలో విజయానికి కావలసిన గోలును సాల్గాంకర్ జట్టు చేసి ఫైనల్స్‌కు చేరుకోగలిగింది

వెంగ్‌సర్కార్ విమర్శ

పోర్ట్ ఆఫ్ స్పెయిన్,ఏప్రిల్22: వెస్టిండీస్‌తో జరిగిన మూడవ క్రికెట్ టెస్ట్ పోటీలో యంపైర్లు వ్యవహరించిన తీరును భారత జట్టు కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ తీవ్రంగా విమర్శించారు.

మూడవ టెస్టులో ఓటమి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ "మాకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు చేశారు" అని వెంగ్‌సర్కార్ అన్నారు. ఈ విషయమై వివరణ ఇవ్వవలసిందిగా కోరగా "రెండవ ఇన్నింగ్స్‌లో లోగి చాలా ముందే యల్.బి.డబ్ల్యు. అయ్యారు. రిచ్చి రిచర్డ్స్‌పై మ్యాచ్‌లో నాలుగు ఇన్నింగ్స్ ఆడారని భావిస్తాను" అని చెప్పారు.

ఈ పోటీలో భారత జట్టు క్రీడాకారుల ప్రవర్తన గురించి ప్రశ్నించగా "నేను వారితో మాట్లాడాను. అనుకూలమైన నిర్ణయాలు రాలేదనే బాధ, నిస్పృహతో వారు అలా చేశారని భావిస్తున్నాను. ఆటగాళ్లపై ఇప్పుడెటువంటి చర్య తీసుకునేదిలేదు. జట్టు మేనేజర్ ఈ విషయమై బోర్డుకు ఒక నివేదికను సమర్పిస్తారు" అని వెంగ్‌సర్కార్ వివరించారు.

సిరీస్‌లో ఓటమి ఎదురైనందుకు తానెంతో నిరాశ చెందానని చెప్పారు. ఈ మొత్తం టూర్‌లో అసలు ఆట ప్రారంభమే బాగా లేదు. ఇప్పుడు బ్యాటింగ్ ప్రావీణ్యం బార్బడోస్‌లోకన్నా మోరంగా వున్నదని చెప్పారు.

కాగా వెస్టిండీస్ కెప్టెన్ విలియన్ రిచర్డ్స్‌కూడా క్వెన్‌పార్క్‌ఓవెల్ పిచ్‌ను గురించి తీవ్ర విమర్శలు చేశారు.

గతసంవత్సరం భారతదేశంలోని చెపాక్ పిచ్‌ను గురించి నేను విమర్శించాను. అక్కడ జరిగిన మ్యాచ్‌లో నరేంద్ర హిర్వాణి 16 వికెట్లు తీసుకోగలిగాడు. అటువంటి పిచ్‌ను వెస్టిండీస్‌లో ఎలా చేశారో నేను అర్థం చేసుకోలేకపోతున్నాను" అని రిచర్డ్స్ అన్నారు.

విజయాన్ని సాధించడం అవసరాన్ని కలుగజేస్తుంది. భారత జట్టుకన్న మేము మెరుగుగా ఆడాము. మార్షల్, బిషప్, రిచర్డ్స్‌ల ఆటను ప్రశంసించకతప్పదు.

ప్రస్తుతం వెస్టిండీస్‌లో పర్యటిస్తున్న జట్టు అత్యంత బలహీనమైనదనే అభిప్రాయంతో తాము ఏకీభవించలేనని, వెస్టిండీస్ జట్టు చక్కగా ఆడగల బలమైన జట్టు అని అంటే సరిపోతుందని రిచర్డ్స్ చెప్పారు.

ఎడ్‌బర్గ్-మెకన్రోల మధ్య సెమీఫైనల్స్ పోటీ

టోక్యో, ఏప్రిల్ 22 : జపాన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల ఛాంపియన్ షిప్ సెమీ ఫైనల్స్‌కు ఇవాన్ లెండిల్, సెహాన్ ఎడ్‌బర్గ్, జాన్‌మెకన్రో, రిచర్డ్ మటుజెవిస్కీలు ప్రవేశించారు. సెమీ ఫైనల్స్ పోటీ మెకన్రో, ఎడ్‌బెర్గ్‌ల మధ్య జరుగుతుంది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఇవాన్ లెండిల్ వెనుజులాకు చెందిన 18 సంవత్సరాల నికోలస్ పెరిరాను 6-2, 6-2 స్కోరుతో ఓడించారు.

కాగా అమెరికాకు చెందిన మటుజెవిస్కీ అతి కష్టం మీద 4-6, 6-4, 7-5 తో జానస్ స్టాజెన్ బెర్గ్‌ను ఓడించగలిగారు. ఎడ్‌బెర్గ్ మాత్రం 6-4, 6-2, తో సులువుగానే స్కాట్ డెవిస్‌పై విజయాన్ని సాధించారు.

పేసవిలో క్రీడల శిక్షణ శిబిరం

విజయవాడ, ఏప్రిల్ 22 : 16 సంవత్సరాల లోపు వయస్సుగల బాలబాలికలకు యీ పేసవిలో వివిధ క్రీడలలో శిక్షణ శిబిరాన్ని కృష్ణాజిల్లా క్రీడా మండలి నిర్వ హించబోతున్నది.

మే ఒకటవ తేదీ నుండి 21వ తేదీ వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యీ శిబిరాన్ని నిర్వహిస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికేట్‌లు యిస్తారు.

విజయవాడలో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, జిమ్నాస్టిక్స్, హాండ్ బాల్, లాన్ టెన్నిస్, ఫుట్‌బాల్, బాక్సింగ్,వెయిట్ లిఫ్టింగ్‌లలో శిక్షణ నిస్తారు. కాగా మాజీవీడు, గుడివాడలలో బాస్కెట్‌బాల్, ఖోఖోల శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు.

ఆసక్తిగల బాలబాలికలు కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటి కోచ్ ఇన్‌చార్జి శ్రీ ఎస్. రామకృష్ణను ఏప్రిల్ 30వ తేదీ లోపల కలుసుకొని దరకాస్తులను అందచేయాలి.

ఆయుధాలు వర్గపోరాటానికే

తిరువతి, ఏప్రిల్ 22 : వక్రమార్గాలవారి నుంచి ప్రజలు వారంతటవారే రక్షించుకునేందుకు ఆయుధాలు సమకూర్చుటం దురదృష్టకరమని, ఆ విధంగా పాలకపక్షమైన తెలుగుదేశం బాధ్యతలను తప్పించుకోవాలని చూస్తున్నదని కేంద్ర మానవ వనరుల శాఖాభివృద్ధి మంత్రి శ్రీ పి. శివశంకర్ అన్నారు.

దీనితో రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యమైనట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నట్లయిందని, ఈ విధానం వర్గ పోరాటంకు దారి తీస్తుందని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో యుద్ధం తప్పదని మంత్రి గత రాత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

తెలుగుదేశం ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందని, గ్రామాల్లోని ప్రజలకు ఆయుధాల సరఫరా ప్రతిపాదన మతి చలించి చేసినట్లుగా ఉన్నదని శ్రీ శివశంకర్ చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని 12 నుంచి 15 సంవత్సరాల వెనక్కు పోయిందని ఆయన అన్నారు

ఎన్టీఆర్ నటన నైతిక ఔచిత్యం

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు వెండితెరపై మళ్ళీ కనిపించాలనుకోవడం చట్టపరమైన సమస్య కాదని, ఇది నైతిక ఔచిత్యమని శ్రీ శివశంకర్ అన్నారు

ద్విభాషా చిత్రం 'విశ్వామిత్ర'లో కథానాయకుని పాత్రలో ముఖ్యమంత్రి నటించడంపై శ్రీ శివశంకర్ వ్యాఖ్యానిస్తూ ఎన్. టి ఆర్ కు పోయిన సినిమా గ్లామర్‌ను, మళ్ళీ ఈ చిత్రం ద్వారా రానున్న ఎన్నికలకోసం పెంచుకోవాలని తాపత్రయపడుతున్నారన్నారు

ముఖ్యమంత్రిగా వుండి శ్రీ రామారావు సినిమాల్లో నటించడం చట్టబద్ధమేనా అని అడగ్గా, ఇది చట్టానికి సంబంధించిన ప్రశ్న కాదు ఇది నైతిక విలువలతో కూడుకొన్న విషయం. దీనిపై శ్రీ రామారావు తనంతట తానే నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు.

సిక్కింబంద్‌జయప్రదం

గ్యాంగ్‌టాక్, ఏప్రిల్ 22 : కేంద్రం ప్రత్యక్షపన్నుల విధానాన్ని ప్రవేశపెట్టినందుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు శనివారంనాడు బంద్‌కు పిలుపు యివ్వడంతో సిక్కింలో పౌర జీవనం స్తంభించిపోయింది

Printed and Published for Nageswara Rao Estates Ltd, by S NageswaraRao at the Andhrapatrika Press, Gandhinagar, Vijayawada- 520 003, chief Editor S Radhakrishna, Editor G Sreeramamurty (Vijayawada), Phones Business 61247, 61248, 75569, Editorial . 75667

"కడలి తరంగం" పాటల రికార్డింగ్

శ్రీ సౌజన్య ఆర్ట్ క్రియేషన్స్ సంస్థ యువదర్శకుడు 'పోసా' దర్శకత్వంలో నిర్మిస్తున్న "కడలి తరంగం" చిత్రంలోని మూడు పాటలు ఏప్రిల్ 10వ తేదీన ఎ.వి.ఎం. 'సి' రికార్డింగ్ థియేటర్‌లో రికార్డు చేశారు

"పూబోటీ నీపై నాకు వలపంట
నాలోని-కోరికలన్నీ నీవంట"నే

పాటని చంద్రశేఖర్ దర్శకత్వంలో బాలసుబ్రహ్మణ్యం పాడారు.

" తొలి సంధ్యన పూచే ఓ చిన్న మందారం
మలి సంధ్యకై వేచే ఈ వన్నె సింధూరం"

అనే పాటని ఎస్ జానకి పాడారు

"వాన జోరుగా కురిసిందిలే
ఏరు చిత్తుగా తడిసిందిలే
నాలోని కోరిక తీరి తీరిక వుందిలే"అన్న వర్షం పాటని నాగూర్-చిత్ర పాడారు

చిత్రంలో మొత్తం నాలుగు పాటలు వున్నాయి ఇంతకు ముందు ఒక పాట రికార్డు చేశారు ఈ మూడు పాటల రికార్డింగుతో పాటల రికార్డింగు పూర్తయింది చిత్రంలోని నాలుగు పాటలు చిత్ర దర్శకులు పోసా రాశారు సాంగ్ కాసెట్స్ మే నెలలో విడుదల చేస్తున్నారు

నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఈ చిత్రం షూటింగ్ పైజాగ్‌లో జరుగుతుంది ఒకే షెడ్యూల్‌లో ఈ

సినిమా

చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. ఓ ప్రముఖ కథానాయకుడు ఈ చిత్రంలో హీరోగా నటిస్తారు నాయికగా-కొత్త అమ్మాయిని పరిచయం చేస్తాము అని చిత్ర దర్శకులు పోసా తెలిపారు

ఈ చిత్రానికి సంగీతం చంద్రశేఖర్, ప్రొడక్షన్. చంద్రమౌళి, నిర్మాత-జ్యోతి అరుణ, కథ- మాటలు-పాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం పోసా

కె. ఉమామహేశ్వరరావు

విశాఖ నావెల్ డాక్‌యార్డ్ ఘనత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్టణం, ఏప్రిల్ 22 : నేవల్ డాక్‌యార్డ్ దినోత్సవాన్ని తూర్పు దక్షిణ నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ శ్రీ ఎల్. రామదాస్ విశాఖలో శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ శ్రీలంకలో భారత శాంతిదళం విజయవంతంగా తన కర్తవ్య నిర్వహణకు విశాఖలోని నావల్ డాక్‌యార్డ్‌కు ప్రధాన పాత్ర ఉందని అన్నారు. శ్రీలంకకు వెళ్లే దక్షిణ నౌకాదళం ఇతర పరికరాల్ని ఎప్పటికప్పుడు సిద్ధం చేసి ఉంచటంలో డాక్‌యార్డ్ ప్రశంసనీయంగా పనిచేసిందని ఆయన కొనియాడారు.

విశాఖలో నావల్ డాక్‌యార్డ్ అత్యాధునిక పరికరాలు, అత్యాధునిక సాంకేతిక నిపుణులు కలిగి వుండి దేశంలోనే గాక సూయిజ్ కెనాల్‌కి తూర్పున వున్న ఏ దేశంలోనూ ఇంత ఆధునిక డాక్‌యార్డ్ లేదని ప్రశంసించారు.

రష్యానుంచి సేకరించిన జలాంతర్గామి ఐ. ఎన్. ఎస్. చక్ర విశాఖలో స్థావరం ఏర్పాటు చేసుకోవటానికి కూడా నేవల్ డాక్‌యార్డే కారణమని శ్రీ రామదాస్ అన్నారు.

డాక్‌యార్డ్ ఎడ్మిరల్ సూపరింటెండెంట్ రియర్ అడ్మిరల్ శ్రీ ఎం. బి. వారుష్ స్వాగతం పలుకుతూ 300 మంది పనిఖారలతో 1971 లో ప్రారంభమైన విశాఖ నావెల్ డాక్‌యార్డ్‌లో నేడు 8 వేల మంది పనిచేస్తున్నారని చెప్పారు. ఆగ్నేయ ఆసియాలో కెల్లా అతి పెద్ద గ్రేడార్కు ఉందని, 2వ గ్రేడార్కు కూడా నిర్మాణంలో ఉందని తెలియజేశారు.

అత్యంత ఆధునిక యుద్ధనౌకలే కాక అణుచోదిత జలాంతర్గాముల మరమ్మతులకు కూడా ఇక్కడ సదుపాయాలున్నాయని ఆయన చెప్పారు

అంతకు ముందు నావికా పరికరాల ప్రదర్శనకు ఎడ్మిరల్ రామదాస్ ప్రారంభించారు. యుద్ధాలలో వినియోగించే రకరకాల యుద్ధనౌకలు, పరికరాలు, ఆయుధాల నమూనాలు ప్రదర్శనలో వున్నాయి

600 మందిబి.జె.పి దళ్‌కార్యకర్తలఅరెస్టు

న్యూఢిల్లీ. ఏప్రిల్ 22 : ఠక్కర్ కమీషన్ పూర్తి నివేదికను ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికను ప్రచురించాలని కోరుతూ స్థానిక పటేల్ చౌక్‌వద్ద ప్రదర్శన చేస్తున్న భారతీయ జనతాపార్టీ, జనతాదళ్ పార్టీలకు చెందిన సుమారు 600 మంది కార్యకర్తలను పోలీసులు శనివారం అరెస్టు చేశారు

ప్రతిపక్షాలకు చెందిన వార్తలకు సముచితస్థానం కల్పించకుండా పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్న దూరదర్శన్ ఆకాశవాణి ప్రసార సరళికి నిరసన తెలుపుతూ రాష్ట్రపతికి దూరదర్శన్. ఆకాశవాణి అధికారులకువినతిపత్రంసమర్పించాలని ఆ రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు నిర్ణయించారు అయితే పోలీసులు వారిని పటేల్ చౌక్‌వద్ద ఆపివేశారు

అంతకు ముందు వారు బంతర్ మంతర్ వద్ద సమావేశమై పార్లమెంటు భవనం వద్దకు ఊరేగింపుగా వచ్చారు కర్నాటక ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినందుకునిరసనతెలుపుతూవారు నినాదాలు చేశారు

వ్యాపారాలకు పంట్‌ల ప్రతిపాదన పట్ల వ్యతిరేకత

విజయవాడ, ఏప్రిల్ 22 : లెనిన్ విగ్రహం వద్ద కాలవ గట్టున వ్యాపారం చేసుకుంటున్న వారిని తొలగించి, కాల్వలో పంట్లు ఏర్పాటుచేసి వాటిపైన వ్యాపారాలకు స్థలం ఇవ్వాలన్న నగర పాలక సంస్థ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ సి.పి.ఐ. నాయకులు శ్రీ లంకా గోవిందరాజులు, శ్రీ లంజనేయులు ఆధ్వర్యాన శుక్రవారం కార్పొరేషన్ వద్ద పోకర్లు ప్రదర్శన చేసారు

వ్యయప్రయాసలతో కూడిన ఈ పథకం ఇక్కడ ఆచరణ సాధ్యమైనది కాదని వారు పేర్కొన్నారు.

లెనిన్ కాల్వ అంచున గోడ కట్టి కొట్లు నిర్మించి ఇవ్వాలని వారు కోరారు

రేవు కార్మికులసమ్మెకు కేంద్రంవెన్నుపోటు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: డిమాండ్ల సాధన కోసం గత ఆరు రోజులుగా దేశవ్యాప్తంగా సమ్మెచేస్తున్న ఓడరేవు కార్మికులకు వెన్నుపోటు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వివిధ ఓడరేవులలో 144వ సెక్షన్ అమలు చేస్తోందని హెచ్ ఎం ఎస్ అధ్యక్షుడు శాసన సభ్యుడు శ్రీనాయనినరసింహారెడ్డి శనివారం నాటి విలేకరుల సమావేశంలో ఆరోపించారు

కార్మిక ఉద్యమ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వివిధ అంశాలను శ్రీనరసింహారెడ్డి దుయ్యబట్టారు.కార్మికుల డిమాండ్లకోసం సమ్మెలోని ఎ.ఐ.టి.యు.సి. ఢిల్లీలో యాజమాన్యంతో చేతులుకలిపి దొడ్డిదారిన ఒప్పందంపై సంతకం పెట్టిన విధానాన్ని హెచ్.ఎం.ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

గత ఆరు రోజులుగా సమ్మెచేస్తున్న కార్మికుల హక్కులను కాలరాసే విధంగా యాజమాన్యంతో ఎ ఐ టి యు సి చేతులుకలిపికార్మికులకు ద్రోహం చేయడం అన్యాయమని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీడి వి రామయ్యఎం వి జె నాయకుడు శ్రీసుందరేశన్‌లు పేర్కొన్నారు.

కాగా విశాఖపట్నం రేవులోని కార్మికుల సమ్మెకు ఎ.ఐ.టి.యు.సి. తమ మద్దతుతెలిపిస్తుందని, మిగతా యూనియన్‌లతో సత్సంబంధాలను ఉంచుకుందని అన్నారు. అయితే ఓడ రేవుకు సంబంధించి అతి ముఖ్యమైన అత్యవసర సర్వీసులను నడిపేందుకు 3.5 శాతం కార్మికులకుప్యాసులుఇచ్చిలన్ని యూనియన్లు కొన్ని నియమాలను పడలించాయనిసంఘ నాయకులు పేర్కొన్నారు.

శాంతియుతంగా జరిపే తమ సమ్మెను ఏదోవిధంగా కుట్రపన్ని భగ్నం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని శ్రీ నరసింహారెడ్డి అన్నారు

ఓడరేవు కార్మికుల ప్రధాన డిమాండ్లు ప్రభుత్వం అంగీకరిస్తే ఒక్కొక్కరికి కనీస లాభం రు 106 వరకూ ఉంటుందని నాయకులు చెప్పారు ప్రస్తుతం వారి వేతనం రు 1,431 40 కాగా డిమాండ్లు అమలుచేస్తే వేతనం రు 1,537 40కాగలదనివారు అన్నారు

సమ్మెకు వెన్నుపోటు పొడిచి నీరుగార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తే తాము ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు చెప్పారు

పెండేకంటి తీరు అపసవ్యం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: కర్నాటకలో శ్రీ బొమ్మయ్ ప్రభుత్వానికి మెజారిటీ లేదని గవర్నర్ శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య తేల్చిన తీరు అపసవ్యమైనదని రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ ఏ బాబుల్ రెడ్డి వ్యాఖ్యానించారు

శ్రీ బొమ్మయ్ ప్రభుత్వానికి మెజారిటీలేదని శాసన సభలో తేలవలసి ఉండగా గవర్నర్ రాజ్‌భవనన్‌లో తేల్చివేయడం సత్సంప్రదాయాలకు, సర్కారియా కమీషన్ సిఫారసులకు విరుద్ధమని ఆయన చెప్పారు

మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు 9 లేఖలు రాసిన 19 మంది శాసనసభ్యులను వ్యక్తిగతంగా పిలిచి లేఖలుబలవంతంగా రాశారా లేక స్వచ్ఛందంగా రాశారా అనే విషయం గవర్నర్ తేల్చుకోలేదని ఆయన అన్నారు

2 వతేదీన శాసన సభ సమావేశం జరిపితే శాసన సభ్యులను కొనుగోలు చేస్తారనే అనుమానం ఉంటే కనీసం 23వ తేదీనైనా శాసన సభను పిలిచి ఉండవలసిందని ఆయన పేర్కొన్నారు

కర్నాటకలో రాష్ట్రపతి పాలనకు నిరసనగా జనతా దళ్ త్వరలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు

లెనిన్‌కు ఆత్మహత్య ఆలోచన వచ్చిందా?

మాస్కో, ఏప్రిల్ 22 : శారీరక ఆరోగ్యం క్షీణించటంతో మనోవేదనకు గురై కృంగిపోయిన క్షీణదశలో లెనిన్ తనకు పోలీసుదళం పైనే నమ్మకంలేదనిపించి రోదుతూ కౌంసిల్ సభ్యులకు ఒక లేఖ వ్రాశారట. "మాట్లాడే శక్తి అంటే పోయినట్లు కోల్పోయినట్లే నేను నిర్ణయం తీసుకుంటాను. అందుకే అతి గా పనిలో పుండాలని కోరుకుంటున్నాను" అని సోవియట్ రష్యా తొలిసారిగా ప్రచురించిన లెనిన్ తన మనోవేదనకు సంబంధించిన ప్రాచీన లేఖలో తెలుపుతోంది.

విప్లవాంతరం, పన్నెండేళ్ల క్రితం ఇదే రోజున మేధావులుగా యిటీలం పేలుగుచూశారట. ప్రజల సోవియట్ సమాఖ్యకు అధ్యక్షుడు లేక లెనిన్‌కు సంబంధించిన వ్యక్తిగత ఫొటోగ్రాఫులాంటి ముఖచిత్రం తెలియచేస్తుంది. లెనిన్ తన ఇష్టం పెంచుకున్నట్లే ఆ పత్రిక ఆ చిత్రాన్ని ప్రచురించినట్లుగా ఆ పత్రిక పేర్కొంటోంది. ఆలోచనలు పొగుపడి ఆ పత్రిక ప్రకారం లెనిన్ కొరుకుడు విషం తీసుకోవటానికి ముందు అంగీకరించిన ఫైనల్, ఆ పత్రిక ఆ చిత్రాన్ని ప్రచురించినట్లుగా ఆ పత్రిక పేర్కొంటోంది. ఆలోచనలు ఎలా వచ్చినా లెనిన్ తన ఆలోచనలు విరమించుకున్నారని లేక తెలిపారు.

ఆరోగ్యం బాగుగా లేదూరోజే ఉదయం ప్రాంతాల్లోనే మేధావి లెనిన్ బాల్కోనీలో అల్లుడు పాల్ లాఫార్గ్ కుమార్తె లారాలు 1911 లో అత్మహత్య చేసుకున్న విషయం గుర్తుకు వచ్చి విషం తీసుకోవాలనే ఆలోచన లెనిన్‌కు వచ్చి వుండవచ్చును "పార్టీ కొరకు యింకెంత మాత్రం సేవచేయలేమేమో నన్నాలాన్ని దుర్భరమైన అంటే వ్యక్తిత్వమంతలోకి ప్రవేశించి పోతుంది" అని లెనిన్ చెప్పారని సోవియట్ రచయిత అన్నారు.

లెనిన్ తనలో మిగిలిపోయిన ఆరోగ్యదీపం వివరాలు ఆయన కార్యదర్శులు పోలిటోవా, మోలోటివోలతో జరిపిన సంభాషణల ప్రకారం లెనిన్‌కు తెలిసాయి. ఈ కార్యదర్శులు యిద్దరు కూడా తీవ్ర అస్వస్థులైన లెనిన్ దగ్గరనే ఉండేవారు.

పొలిట్‌బ్యూరో స్టాలిన్‌కు పాల్ పన్నిహిత సంబంధాలు వుండేవని కూడా దక్కే తెలిపారు.

అంగ్లో ఇండియన్ టీచర్సు కావాలా?

ఆ.ప్రా.సర్కారులో ఆంగ్లో ఇండియన్స్, కేరళ, తమిళనాడు టీచర్స్, H.M, తెలుగు మాధ్యమంలో కూడా పనిచేస్తున్న టీచర్స్ వగైరా సిబ్బంది సమీపంలో లభించే పేరు మీరాల్సి వస్తుంది!

A.P.ACADEMY OF CHILD EDUCATION
KANKIPADU SCHOOL, VIJAYAWADA-
Ph 441

81 సం.లుగా తెనుగువారి నిరంతర సేవలో నిరుపమాన పత్రిక
తెలుగువారి నడుస్తున్న చరిత్రకి నిలువుటద్దం!!
కొత్త మలుపులు తీసుకొన్నది ఇప్పుడు!!
కొంగ్రొత్త ముస్తాబులతో వస్తున్నది!!
ఆంధ్ర పత్రిక వారపత్రిక

మీరు చూశారా! పాఠకులు పాల్గొనే సాహితి పజిల్!- టిప్‌ఫర్ టాట్! వ్యాఖ్యా పోటీలు!-భలే కవితలు! నవ్వు నవ్వకపో! నవ్వు నాలుగందాల ఆరోగ్యం-యువతా కవితా! మున్నగు శీర్షికలెన్నెన్నో బహుమతులతో!!
'భలారే చిత్రం' అనిపించే వసంతపు శీర్షికలు ఎన్నో

ఐదు వైవిధ్యంగల సీరియల్స్! 5 మనోరంజకమైన కథలు-

ఇప్పుడు విశ్వప్రసాద్ పంచశూలమ్-విజయశాంభవి సూపర్‌గర్ల్-చక్కిలం విజయలక్ష్మి అన్వేషి- గోదావరి శర్మ ఈ అబ్బాయికి పెళ్లి అవుతుందా? లాంటి సీరియల్స్

త్వరలోనే
'శాతవాహన'
లల్లాదేవి శత్రుసంహారం! వజ్రసంకల్పం మున్నెంలారెడ్డి సూపర్ హీరో!

మల్లాది ప్రత్యేకంగా రాస్తున్న సీరియల్ ప్రారంభమవుతున్నాయి!
ఇవిగాక హాస్య నవలికల పోటీలో గెలుపొందిన కడుపుబ్బ నవ్వించే "దొంగల రాజ్యంలో" ప్రయాగ రామకృష్ణ విశేష రచన "ద్రౌపది" సీరియల్స్ యిప్పుడే మొదలవుతున్నాయ్. ఒక్కసారి ఆంధ్రసచిత్ర వారపత్రిక కొని చూడండి! ఎంత మార్పు ఎంత కూర్పు ఎంత కొత్తదనం వచ్చాయో! మీరే గ్రహిస్తారు!

ఆదివారం 23-4-89

ఉదయం:
7-00 ఉదయంప్రసారాలు
8-25జానపద సంగీతం
8-35అవ్‌దిపే ఫర్ ఫోర్ (సీరియల్)
9-00 మిక్కీ అండ్ డొనాల్డ్
9-30మహాభారత్
10-30హాప్ పంచ్ ఏక్ డాల్ కె
11-30భారత్ ఏక్ ఖోజ్

మధ్యాహ్నం
12-15కెనెడీ (సీరియల్)
1-30జీవన్ సాథి (ఒరియా చిత్రం)
3-45క్రీడారంగం

సాయంత్రం
5-00 విండ్ ఇన్ ది విల్లోస్
5-15 ఆషిష్ (సీరియల్)
5-45ప్యార్ కా సప్నా (హిందీ చిత్రం)
7-30 తెలుగులో వార్తలు
7-50హిందీ చిత్రం తరువాయి భాగం

జాతీయ కార్యక్రమాలు
8-40 సమాచార్
9-00లహరే లహరే సంగీత్
9-50 ఫోకస్
10-20మఖన్‌లాల్ చతుర్వేది (ప్రత్యేక కార్యక్రమం)
10-45వసంతోత్సవ్
11-15 వార్తల్లో ముఖ్యాంశాలు

ఆకాశవాణి 23-4-89

అదివారం

ఉదయం
6-10 తరంగాలు
7-00 సూక్తిసుధ
7-30అమరవాణి
7-50క్రీడారంగం
8-30 వేమూరి వనజాక్షి · గాత్రకచేరి
9-15బొమ్మరిల్లు
10-10రంగస్థలి

మధ్యాహ్నం
2-10 శ్రీ కె.ఎం మస్తానయ్య బృందం · నాదస్వరం

సాయంత్రం
5-30బసవేశ్వర చరిత్ర. (బుర్రకథ)
6-26 పల్లె సీమలు
7-15 వంటసీమలు
7-45 పురాణ కాలక్షేపం
8-00 వయోజన విద్య
8-15లలిత సంగీతం. ఎం. బ్రహ్మానందం

ఆదాయంపై సర్చార్జి తొలగదు: చవాన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు 50 వేలకు మించిన వార్షిక ఆదాయాలపై విధించబడిన 8 శాతం సర్చార్జీని ఉపసంహరించే ప్రసక్తి లేదు- అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ శనివారం స్పష్టపరిచారు.

భారత్ వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య ఎఫ్. సి. సి. ఐ. 62 వ వార్షిక మహాసభకు కేంద్ర మంత్రి ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ "ఆ సర్‌చార్జి 8 శాతం మాత్రమే అంతకంటే ఎక్కువ మాత్రం కాదు అనే మీరు సంతోషపడాలి."అని చెప్పారు.

ఎఫ్. ఐ. సి. సి ఐ అధ్యక్షుడు శ్రీ రోహితమెహతా చేసిన ఒక సూచనకు ప్రతిస్పందిస్తూ శ్రీ చవాన్ 8 శాతం సర్‌చార్జి ఎందుకోసం ఉద్దేశించారో ఆలోచించిగ్రహించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు

తద్వారా చేకూరే ఆదాయం ఉపయుక్త ఉపాధి పెంపుదలకు ప్రోత్సాహకర సాధనంగా వినియోగించబడగలదని ఆయన అన్నారు

విజయవాడలో ఉచిత క్రీడల శిక్షణ

విజయవాడ ఏప్రిల్ 22 (నవవార్త):